తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :03, సంచిక :61 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, మంగళవారం ఆగస్టు 26, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656


## మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

- సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు



2లో

## దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

- యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం



2లో

## బిఆర్ఎస్ అదృశ్యం ఖాయం

**రాజకీయ ముఖచిత్రంలో ఇక మాయం**

**పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు**



**కరీంనగర్,25(తెలుగు వెలుగు):**రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ అనే పార్టీ ఉండదని టీ- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ కార్యకర్తల మీటింగ్ లో మాట్లాడిన ఆయన.. పది మంది ఎమ్మెల్యే సంగతి తర్వాత ముందు మీ కుటుంబ ఆస్తుల పంచాయితీ తేల్చుకోవాలని కేటీఆర్ పై సెటైర్ వేశారు. లక్షా 20 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందన్నారు. మిగతా2లో...

### ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

**తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు**

**తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా**

**మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే**

**ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు**

**నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం**

**నిరసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం**

**యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ**



**హైదరాబాద్, 25(తెలుగు వెలుగు):** తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండ రామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమ వారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. మిగతా2లో...

### జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్

# అరెస్ట్ ఆరోపణలు

**విపక్షాల తీరును తప్ప పట్టిన అమిత్ షా**

**ఆయన అనరోగ్య కారణాలతో రాజీనామా చేశారు**

**దీనిపై రాద్ధాంతం చేయడం తగదని షా హితవు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 25(తెలుగు వెలుగు):** ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్ హోమ అరెస్ట్ అంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండించారు. ఓవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన దీనిపై స్పందించారు. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. అయితే, ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి మిగతా2లో...



## అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

**మరోమారు స్పష్టం చేసిన హైకోర్టు**

**హైదరాబాద్, 25(తెలుగు వెలుగు):**అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లు తొలగించవచ్చని హైకోర్టు మరోసారి స్పష్టం చేసింది. కేబుల్ వైర్ల తొలగింపుపై ఎయిర్టెల్ సంస్థ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తరువాత విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమదం చోటు- చేసుకున్నట్లు- పోలీసులు ప్రాథమికంగా మిగతా2లో...

### రాముడిని ఎగతాళి చేసిన

# చరిత్ర కాంగ్రెస్‌ది

**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**



**కరీంనగర్,ఆగస్టు 25(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచో శ్రీరాముడి పేరును ఎగతాళి చేస్తూ వస్తోందని, రాముడి పట్ల వారికి గౌరవం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బండి సంజయ్ మాట్లాడుతూ - రామ సేతు కేసులో సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన పార్టీ కాంగ్రెస్‌నే. దశాబ్దాల పాటు- రామ మందిర తలుపులు మూసి వేసింది కూడా కాంగ్రెస్‌నే అన్నారు. రాహుల్ గాంధీ ఒకప్పుడు 'రామ్ మందిర ఉద్యమం ఓడిపోయింది' అని వ్యాఖ్యానించలేదా? హిందువులను 'హింసాత్మకులు' అని అన్నది కాంగ్రెస్‌నే అని గుర్తుచేశారు. రామ్ మందిర ప్రాణ ప్రతిష్ఠకి కూడా హాజరుకావడానికి నిరాకరించింది అదే పార్టీ అని ఆరోపించారు.ఇక ఇప్పుడు రాముని పేరు ప్రస్తావిస్తున్న బీజేపీని కాంగ్రెస్ ఎగతాళి చేస్తోందని, ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బండి సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు రాముని అవమానించడం అలవాటే. కానీ బీజేపీకి రాముడు అంటే ప్రాణం, మిగతా2లో...

### యూరియా సరఫరాలో

# కేంద్రం విఫలం

**కేంద్ర అసమర్థత కారణంగానే ఇబ్బందులు**

**రైతులకు బహిరంగ లేఖరాసిన మంత్రి తుమ్మల**



**హైదరాబాద్,ఆగస్టు 25(తెలుగు వెలుగు):**తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థత కారణంగానే రాష్ట్రంలో యురియా కొరత ఏర్పడిందంటూ లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో కేంద్రం ఘోరంగా విఫలమైందని లేఖలో ఆరోపించారాయన. కేంద్ర ప్రభుత్వ అసమర్థతతో దిగుమతి యూరియా రాలేదు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోర వైఫల్యం చెందింది. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. ఆగస్టు వరకు రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా మిగతా2లో...

### మోసం చేయండలో

# ఇద్దరూ ఇద్దదే...



**ఉద్యోగాల పేరుతో టోపీ పెట్టిన మోడీ,రేవంత్**

**హామీలు నెరవేర్చకుండా మభ్యపెడుతున్న సిఎం**

**తెలంగాణ భవన్‌లో కెటిఆర్ విమర్శలు**

**హైదరాబాద్, 25(తెలుగు వెలుగు):** దేశంలో ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ప్రధాని, తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలని సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. పేదల ఖాతాల్లో రూ.15లక్షలు వేస్తామని మోదీ.. రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తామని రేవంత్ చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఇద్దరూ కలిసి ఒక్క హామీని కూడా ఎందుకు అమలు చేయలేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. తెలంగాణ భవన్‌లో ఆర్మూర్ నేలను ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడారు.బడే భాయ్, చోటే భాయ్ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారని , ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ , సీఎం రేవంత్‌రెడ్డి కలిసి ఏఐసీసీ అగ్రనేత మిగతా2లో...

# మోదీ డిగ్రీ వివరాలు వెల్లడించనక్కర్లేదు

## ● సీఐసీ ఉత్తర్వుపై ఢిల్లీ హైకోర్టు తీర్పు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25(తెలుగు వెలుగు):** ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీకి సంబంధించిన వివరాలు బయటపెట్టాలని ఆదేశిస్తూ కేంద్ర సమాచార కమిషనర్ (సీఐసీ) గతంలో ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు సోమవారం పక్కనపెట్టింది. ప్రధాని మోదీ గ్రాడ్యుయేషన్ డిగ్రీ వివరాలను ఢిల్లీ యూనివర్సిటీ వెల్లడించాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. తాను డిగ్రీ పాసైనట్లు ప్రధాని మోదీ ప్రకటించిన దరిమిలా 1978లో డిగ్రీ పాసైన విద్యార్థులందరి రికార్డులను తనిఖీ చేయడానికి అనుమతినిస్తూ 2016లో సీఐసీ ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఢిల్లీ యూనివర్సిటీ సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేయగా 2017 జనవరిలో కేసు విచారణ మొదటిరోజునే ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. తెలుసుకోవాలనే హక్కు కన్నా గోప్యతా హక్కు బలమైనదని ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

## ● యూ ట్యూబర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25(తెలుగు వెలుగు):** మానసిక, శారీరక దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు గటట్ఇ హెచ్చరిక చేసింది. దివ్యాంగుల మనోభావాలను కించపరిచిన ఘటనలో క్షమాపణలు చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాణిజ్యపరమైన భావస్వేచ్ఛా ప్రకటనలతో ఓ కమ్యూనిటీ- మనోభావాలను దెబ్బతీయడం సరికాదు అని కోర్టు చెప్పింది. సోషల్ మీడియా ఛానళ్లలో దివ్యాంగులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సమే రైనాతో పాటు- ఇతర యూట్యూబర్లకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. దివ్యాంగులు ఎదుర్కొంటు-న్న సమస్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించే రీతిలో కార్యక్రమాలు నిర్వహించాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. సమే రైనాతో పాటు- విపున్ గోయల్, బల్‌రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సొనాలీ థక్కర్, నిశాంత్ జగదీశ్ తన్వర్‌కు కూడా కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఇండియాస్ గాట్ లాటెంట్ యూట్యూబ్ షోలో.. స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ దివ్యాంగుల గురించి అనుచిత రీతిలో రైనా జోక్ చేశాడు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కోర్టులో పిటీ-షన్ వేసింది. ఇవాళ దివ్యాంగుల గురించి, రేపు మరొకరి గురించి మాట్లాడుతారని, దీని వల్ల సమాజం ఎక్కడికి వెళ్తుందని, ఇది ఎలా ముగుస్తుందని జస్టిస్ కాంత్ ప్రశ్నించారు.

# అనుమతి లేని కేబుళ్లను తొలగించవచ్చు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించారు. ఈ క్రమంలోజిహెచ్ఎంసి వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో హైకోర్టులో ఎయిర్‌టెల్ సంస్థ పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. దీంతో ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టిజిఎస్పిడిసిఎల్ తరపు న్యాయవారి కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# మోసం చేయండలో ఇద్దరూ ఇద్దదే...

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్‌గాంధీని ఆటలో అరటిపండుగా మార్చారని ఎద్దేవా చేశారు. పెద్ద మోదీ, చిన్న మోదీ ఒకే రకంగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరూ కలిసి రాహుల్‌కు పెద్ద షాక్ ఇవ్వటం ఖాయమని జోస్యం చెప్పారు. ఉస్మానియాలో రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వం పునాది వేసిన భవనాలను ప్రారంభించారు. రేవంత్ రెడ్డి వికృత మాటలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. గత ముఖ్యమంత్రులతో పోల్చి చూస్తూ ప్రజలు రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నారు. మా ప్రభుత్వం నిర్మించిన భవనాలకు రిబ్బన్ కట్ చేయడానికి తాపత్రయ పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. రెండూ దొందూ దొందే. పెట్టు-బడులు, పరిశ్రమలు, విభజన హామీలు - అన్నింటిలోనూ బీజేపీ తెలంగాణకు మోసం చేసింది' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎన్నికల హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోంది. 20 నెలల కాంగ్రెస్ పాలన నచ్చకుంటే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు ఈ ప్రభుత్వం చేయించడం లేదు. మోదీ, చంద్రబాబు ఆదేశాల మేరకు గోదావరి నీళ్లను దిగువకు పంపించేందుకు రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. గోదావరి నీళ్లు బకనకచెర్ల ప్రాజెక్టుకు, అక్కడి నుంచి తమిళనాడుకు వెళ్లాలని బీజేపీ ప్రభుత్వం రేవంత్‌కు ఆదేశాలిచ్చింది. అందుకే రేవంత్ కాళేశ్వరం ప్రాజెక్టుపై పగ పట్టారు. మోదీకి, రేవంత్‌కి అనేక పోలికలు ఉన్నాయి. కాంగ్రెస్ పాలన వల్లే తెలంగాణలో యూరియా సంక్షోభం వచ్చింది. ఒకవైపు యూరియా సంక్షోభం ఉంటే, రేవంత్ రెడ్డి సినిమా వాళ్లతో మీటింగ్ పెట్టు-కున్నారు. రేవంత్‌పై మాట పడకుండా బీజేపీ కాపాడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# యూరియా సరఫరాలో కేంద్రం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఎఈర లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు- ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు- బీజేపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో ఆరోపించారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ ప్రేరేపిత ఆందోళనలు చేస్తున్నారు. యూరియా క్యూలైన్లపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం జరుగుతోంది. నానో యూరియా వినియోగం పెంచితే రైతులకు మేలు జరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించాలని కేంద్రానికి డిమాండ్ చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు భరోసా కల్పిస్తాం. రాష్ట్రానికి రావాల్సిన యూరియా తెప్పించేందుకు ఎంతవర-కై-నా పోరాడతాం.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన లేఖలో పేర్కొన్నారు.

# రాముడిని ఎగతాళి చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

(మొదటి పేజీ తరువాయి)

విశ్వాసం. రాముడు రాజకీయాల కోసం కాదు... ఈ దేశపు గుండె చప్పుడు అని ఆయన స్పష్టం చేశారు. రామ మందిర నిర్మాణం, ప్రాణ ప్రతిష్ఠ వంటి సందర్భాల్లో కాంగ్రెస్ వైఖరి ప్రజలు మర్చిపోలేరని, రాముని పట్ల ఉన్న ఆప్యాయతను బీజేపీ ఎప్పటికీ రాజకీయం చేయదని బండి సంజయ్ పునరుద్ఘాటించారు.

# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలందిస్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ- లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ- అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకం డి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు.. వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నా యని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజా నికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మాని యా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

# జగదీప్ ధన్‌ఖడ్ హౌజ్ అరెస్ట్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోతున్నారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో (ఐ÷ఎష। ఆసస।ష)లో ఉన్నారంటూ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తాజాగా స్పందించారు. ఈ మేరకు 'హౌస్ అరెస్ట్' వార్తలను తీవ్రంగా ఖండించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ.. ఆరోగ్య సమస్యల కారణంగా ధన్‌ఖడ్ రాజీనామా చేసినట్లు- చెప్పారు. 'రాజీనామాకు గల కారణాలను ధన్‌ఖడ్ సాబ్ లేఖలో స్పష్టంగా చెప్పారు. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన రాజీనామా చేశారు. ఆయన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి.. పదవిలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని అనుసరిస్తూ చక్కగా పని చేశారు. ఆయన రాజీనామా గురించి ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదు. ఈ విషయాన్ని మరీ ఎక్కువగా లాగొద్దు. కేవలం ప్రతిపక్షాల ఆరోపణల ఆధారంగా దీనిపై ఓ అంచనాకు రావడం సరికాదని అమిత్ షా స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు ధన్‌ఖడ్ రాజీనామాతో తదుపరి వీపీగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను బీజేపీ ప్రభుత్వం బరిలోకి దింపిన విషయం తెలిసిందే. ఇక విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి ఎంపిక చేశారు. వచ్చే నెల 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

# బీఆర్ఎస్ అదృశ్యం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ఘోష్ కమిషన్ వాళ్లను దోషులుగా తేలిస్తే సుప్రీం కోర్టును ఆశ్రయించారు కానీ ప్రజా క్షేత్రంలో బీఆర్ఎస్ కు శిక్ష తప్పదని హెచ్చరించారు. గత పదేళ్లలో తెలంగాణలో శాంపిల్ సర్కార్ నడిపించారని ఫైర్ అయ్యారు. సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. జనహిత పాదయాత్ర వల్ల బీజేపీ, భారాస కు కడుపు నొప్పి వస్తుంది. కార్యకర్త త్యాగ ఫలితంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రజల్లో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర చేపట్టాం. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న కార్యకర్తలను వదిలిపెట్టుకోబోమన్నారు. పేదవారి జీవిత కాల స్వప్నమైన ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నాం. పథకాలు రాని 10 శాతం వారే ఇబ్బంది పెడుతున్నారు .దీనిపై కార్యకర్తలు దృష్టి పెట్టాలి. బండి సంజయ్ వ్యాఖ్యల వల్లే బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. దేవుడి పేరు చెప్పకుండా బండి సంజయ్ మళ్ళీ గెలుస్తారా అని ప్రశ్నించారు. .అంబానీ, అదానీలకు కేంద్ర ప్రభుత్వం దోచి పెడుతుంది. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు ఎందుకు తగ్గలేదు. 12 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది.? రాష్ట్రంలో జరిగిందంతా కాంగ్రెస్ హయంలోనే జరిగింది. 42 బీసీ రిజర్వేషన్స్ లో ముస్లింలకు 5.8 శాతం మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే 4 శాతం ఉంది. అయినా బీజేపీ 10 శాతం అని తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీ ఎంపీల వల్ల బీసీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు .కరీంనగర్ బిజెపి ఎంపిలు దొంగ ఓట్లతో గెలిచారని టిపిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దొంగ ఓట్లతో గెలిచినట్టు- తమ దగ్గర ఆధారాలున్నాయని అన్నారు. మహేష్ మీడియాతో మాట్లాడుతూ..బిజెపి కేంద్రమంత్రి బండి సంజయ్ కి మెజారిటీ- ఎలా వస్తుంది? అని ఒకే డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో 69 ఓట్లు- ఎలా ఉంటాయని ప్రశ్నించారు. బండి సంజయ్ అసలు బిసినే కాదని ఆయన దేశ్ ముఖ్ అని తెలియజేశారు. తెలంగాణలో ఓట్ల చోరిపై ఇసిని కలుస్తామని అన్నారు. ఎన్నికల సంఘం ఇలా ఉండటం మన దౌర్భాగ్యం అని ఆవేదనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపి అర్వింద్ గెలుపుపై కూడా అనుమానం ఉందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్లు 10 నెలలు ఖచ్చితంగా పార్టీ కోసం పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చే వారికి అవకాశాలు ఉంటాయి కానీ పాత వారికి ముందు అవకాశం వస్తుందన్నారు. కరీంనగర్ లో కార్యకర్తల మీటింగ్లో మాట్లాడిన మీనాక్షి నటరాజన్.. ఓట్ చోరీ నీ ఆపాలంటే ఓటర్ లిస్ట్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సంఘం బీజేపీకి ఫ్రంటల్ ఆర్గనైజేషన్ గా పని చేస్తోందని ఆరోపించారు మీనాక్షి నటరాజన్. కార్యకర్తల మనోభావాలు తెలుసుకునేందుకే అందరితో మాట్లాడామని చెప్పారు.

# దర్యాప్తునకు సహకరించండి

## ● ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 25(తెలుగు వెలుగు):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.





# సీటు కోసం జుట్టు జుట్టు పట్టుకున్న మహిళలు

- పిడి గుద్దులే పిడు గుద్దులు
- అసలు మహిళలేనా



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** మెట్రో ట్రైన్ లో సీటు కోసం పాట్లు.. జుట్టు జుట్టు పట్టుకుని పొట్టుపొట్టున కొట్టుకున్న స్త్రీలు..మెట్రో రైలులో సీటు కోసం ఇద్దరు మహిళలు తీవ్రంగా కొట్టుకున్నారు. జుట్టు పట్టుకుని ఒకరిపై ఒకరు తీవ్రంగా దాడి చేసుకున్నారు. బ్రహ్మం గారు కాలజ్ఞానం చెప్పినట్లు మహిళలు ఒకరిపై ఒకరు మగవారిలా కొట్టుకుంటా రని తెలియపరచినట్లే జరుగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు మగవారి ల కొట్టుకోవడం ఇదేమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారుమహిళలు గొడవ పడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ఇద్దరు మహిళలు ఒకరి జుట్టు ఒకరు లాక్కుంటున్నట్లు కనిపిస్తోంది. ఆ మహిళ గొడవ పడుతుండగా, వారిలో ఒకరు మరొకరిని సీటుపైకి తోసేశారు. పిడి గుద్దులు గుద్దుకున్నారు. అయితే ఈ ఘటన ఢిల్లీ మెట్రోలో జరిగిందని నెటిజన్లు అంటున్నారు..

## హరితహారంలో భాగంగా 2, 3 వార్డులలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మొక్కల పంపిణీ



**సదాశివపేట ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** సదాశివపేటలో 2, 3 వార్డులలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిరుప్రతి ఒక్కరు ఇంటిముందుమొక్కలుపెంచాలి.హరితహారం లో భాగంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటినట్లయితే మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ లభిస్తాయి అన్నారు. చెట్లు అధికంగా పెంచడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసమై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, లాల్ బంద్ సత్యనారాయణ, జీవన్, వాజిద్, మోహిస్,చంద్రయ్య, మానయ్య, వార్డ్ ఆఫీసర్ విజయకుమార్, శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ 23 వ వార్డు ఇన్చార్జ్ శరత్ చంద్ర



**సదాశివపేట ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** సోమవారం నాడు ఇంటింటికి మొక్కల పంపిణీ 23 వ వార్డు ఇన్చార్జ్ శరత్చంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా 23 వ వార్డు ఇన్చార్జి శరత్ చంద్ర మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటేచెట్లుతప్పనిసరిగాపెంచాలి. నేటి మొక్కే రేపటి చెట్టుగా ఎదుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద మొక్కలు తప్పనిసరిగా నాటాలన్నారు.ఈకార్యక్రమంలో ఆర్.పి వాణి, లక్ష్మి, ముగిటి భరత్ కుమార్ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బంట్వారం మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

- ఆలస్యం అయితే రైతుల పక్షాన ఆందోళనలు చేపడుతాం
- బిఆర్ఎస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 తెలుగు వెలుగు:**బంట్వారం మండల రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికార యంత్రాంగం రైతుల బాధను గుర్తించి వెంటనే యూరియా అదుబాటులోకి తేవాలని, బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు, వర్షాకాలం ప్రారంభంలోనే మండల రైతులకు సరిపడా యూరియా అందుబాటులో పెట్టడంలో బంట్వారం ప్రాథమిక వ్యవసాయ సంఘం అధికార యంత్రాంగం విఫలమైందని దాని ఫలితంగానే ఈరోజు మండల రైతులు యూరియా కోసం ఎదురుచూస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాలు పడి పంటలు పాడవుతున్న పరిస్థితులు రైతంగాన్ని భయందోళనకు గురిచెందుతున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో యూరియా కొరత ఏర్పడకుండా ఫిబ్రవరి మాసంలోనే యూరియా డంపింగ్ యార్డులలో నిల్వ ఉంచి రైతులకు సకాలంలో యూరియా అందించడం జరిగేదని గుర్తు చేశారు, మండలంలో సాగుభూమి ఎంత ఉంది ఎంత యూరియా అందుబాటులో పెట్టాలో ముందస్తు చర్యలు లేనందునే ఈరోజు రైతులు అవస్థలు పడుతున్నారని అధికార యంత్రాంగం ఇప్పటికైనా చాకచెక్యంగా వ్యవహరించి వెంటనే రైతులకు సరిపడా యూరియాను బంట్వారం మండలం కేంద్రంలో అందుబాటులో ఉంచాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్ట్ 25:** జాహిరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో శ్రావణమాస సమాప్తి సందర్భంగా పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజాలు చేసి పరమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం,ఈ కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, చల్లా శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,చెంగల్ జైపాల్,విష్ణువర్ధన్ రెడ్డి,సుభాష్ రెడ్డి,బి.అరవింద్ రెడ్డి,బి.గౌతమ్ రెడ్డి,యం. రాజు,శేఖర్,బి.విఠల్,యూ.సిద్దు,చాకలి ఈరన్న,సిద్దు, ఎంకన్న,తదితరులు ఉన్నారు

## సిద్దాపురం పాతదొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అధ్వర్యంలో మొక్కల పంపిణీ



**సదాశివపేట ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు సదాశివపేట పట్టణంలోని ఏడో వవార్డులలో పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం జరిగింది. సిద్దాపురం పాతదొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అధ్వర్యంలో మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటినట్లయితే మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ లభిస్తాయి అన్నారు. చెట్లు అధికంగా పెంచడం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసమై ఎన్నో పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సజ్జి భాయ్ అయూబ్ మచ్చేందర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని మహాత్మా జ్యోతిబా (బాలుర) సంక్షేమ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి, వంటశాల, వంట సామగ్రి పరిశుభ్రతను తనిఖీ చేశారు. అలాగే విద్యార్థుల హాజరు, చదువు పురోగతి, అధ్యాపకుల హాజరు రిజిస్టర్లు, వసతి గృహ పరిసరాలు స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం సకల సదుపాయాలు కల్పించిందని , నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. వసతి గృహాలలో అందుబాటు లో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించారు . ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ప్రిన్సిపాల్ ధనరాజ్ ,ఉపాధ్యాయులు ,సంబంధితఅధికారులు పాల్గొన్నారు .

# మట్టి గణపతే మహా గణపతి



**సంగారెడ్డి ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** మట్టి గణపతే మహా గణపతి అన్న నినాదంతో.. పర్యావరణ పరిరక్షణలో బాగంగా... వాసవి మా ఇల్లు - స్వచ్ఛంద సేవా సంస్థ, సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం చేస్తున్న ఉచిత మట్టి గణపతులు పంపిణీకార్యక్రమం.. ఈ రోజు ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారు ప్రారంభించారు. అడిషనల్ కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ మరియు సబ్ - కలెక్టర్ ఉమా హారతి గారల సమక్షంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించినట్టయితే పర్యావరణాన్ని కాపాడినవారవుతారని, ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. మా ఇల్లు సంస్థ ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్ వివరిస్తూ... గత 17 సంవత్సరాలుగా సంగారెడ్డి పట్టణ ప్రాంతంతో పాటు జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ప్రజలకు దాహార్తిని తీర్చడానికి రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా 100 రోజులు మంజీరా నీటినీ ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు శ్రీ మ్యాడమ్ రాధాకిషన్, శ్రీ జూలకంటి బుచ్చిలింగం, శ్రీ కటుకం విజయ్, శ్రీ కొంపల్లి విద్యాసాగర్, అనుముల సంతోష్, నామా భాస్కర్, ఇరుకుళ్ళ ప్రదీప్ కుమార్, ఆమేటి మహేందర్, కన్నయ్యగారి మనోహర్, మిరియాల పాండురంగం, రాచర్ల ప్రసాద్, దాచేపల్లి రవీందర్, డాక్టర్ రాధాకృష్ణ, ఆమెటి కృష్ణ, చంద్రిక కరుణాకర్, సుధాకర్, గంగేరి శ్రీహరి,బుస్సా శ్రీనివాస్, గాదె శివకుమార్, శ్రీ చంద్ర శేఖర్, గుండా సత్యనారాయణ , గెల్లి వెంకటేశ్వర్లు, వినాయకులను తయారు చేసిన కాశీపూర్ కు చెందిన రమేష్ బాబు, మధు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ)తరగతుల ప్రారంభం.

- ఎస్.వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాశాఖాధికారి





**సదాశివపేట ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** మండలంలోని వెల్టూర్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక (ప్రీ-ప్రైమరీ) తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సోమవారం రోజున ప్రారంభించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకుసంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 89 పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించడం జరిగిందని దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థుల సంఖ్యను పెంచుకొనే అవకాశం ఉందని తెలిపారు,సదాశివపేట మండలంలో వెల్టూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు, మునుముందు రాబోయే రోజుల్లో కూడా జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలో, ప్రైమరీ తరగతులు ప్రారంభం కాబోతాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.శంకర్, మండల నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్.ఎం రాజశ్రీ ,ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎంలు కుబ్యా నాయక్, రాం నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, విద్యార్థులతల్లిదండ్రులు,పాఠశాల టీచర్స్,సిఆర్పిలు రాజేశ్వర్, నాగేష్ మరియు పాల్గొన్నారని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు.

# ప్రజావాణికి 35 ఫిర్యాదులు



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య, అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాల యాల సముదాయ సమావేశ మందిరంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ ఓ పద్మజ రాణి , లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగం వివిధ మండలాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ఈ సందర్భంగా ఎస్పీ ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వారి సమస్య స్థితిని, సమస్య జాప్యానికి గల కారణాలను సంబంధిత ఎస్.హెచ్.ఓ కు ఫోన్ ద్వారా మాట్లాడి.. వివరాలను అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు స్థానికంగా పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీసూచించారు.

# ఆర్ కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు మద్దతు

- **షాద్‌నగర్ నుండి భారీ ఎత్తున బయలుదేరిన బీసీ సేన నాయకులు**
- **జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కదలిక**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించాలనే లక్ష్యంతో జరుగుతున్న సత్యాగ్రహ దీక్ష విజయవంతం కావాలని కోరుతూ హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేస్తున్న సత్యాగ్రహ దీక్షలో బాగంగా మద్దతు తెలిపేందుకు షాద్ నగర్ బీసీ సేన ఆధ్వర్యంలో షాద్‌నగర్ నుండి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కదలిక జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 50 కార్లలో బీసీ సేన కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరారు. షాద్ నగర్ రైల్వే స్టేషన్ నుండి ర్యాలీగా కార్లలో బయలు దేరారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ జెండా ఊపి ర్యాలీ నీ ప్రారంబించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, ఆలుగడ్డ ప్రవీణ్ కుమార్, యాదవ్ మేకల వెంకటేష్, సుధాకర్ కత్తి చంద్రశేఖర అప్ప, జమాల్పూర్ చందూలాల్, తంగడపల్లి శంకర్, పాలది శ్రీనివాస్, భూషం నరేష్, బాస వరలక్ష్మి, ప్యాట జయ, భాగ్యలక్ష్మి, సౌజన్య, వసంత, జక్కుల జలజ, జ్యోతి, స్రవంతిరాజ్, చెరుకు మమత, అనిత, సరస్వతి, అనిత, లక్ష్మి, సంధ్య, సునీత, బాలమణి, రజిత, లక్ష్మీ, అనురాధ, సింధూర, పుష్పమ్మ, మంజుల, సువర్ణ, సునీత, యాదమ్మ, మొగిలేసి నరసింహులు, బోయ చెన్నయ్య, రమేష్, పురుషోత్తం గౌడ్, లింగం, కరుణాకర్, గిరి, శ్రీకాంత్ రమేష్ చిన్నయ్య దామోదర్ రాజు, సాయికుమార్, రాఘవేందర్, తోట మహేందర్ చెన్నకేశవులు గణేష్ గౌడ్ కుర్వరాజు చెన్నయ్య రాజు పవన్ వెంకట్ రామకృష్ణ సంజయ్ దామోదర్ రాజు రాఘవేందర్ శ్రీకాంత్ రాము రామయ్య, లింగం, యాదయ్య, నరేష్, నరసింహ, చెన్నయ్య, చందు, వినయ్ రాఘవేందర్ కిషోర్ యాదగిరి, రాజశేఖర్, సత్యనారాయణ, రాజు, అనిల్, బుర్ర బాలయ్య, మాహలింగం, దాసరి నరసింహ, గొల్ల బాలకృష్ణ, మరియు ఇతరులు పాల్గొన్నారు..

# గణేష్ నవరాత్రి ఉత్సవాల పై అవగాహన



**గొల్లపల్లి (తెలుగు వెలుగు):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లోని రెడ్డి సంఘం భవనంలో రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించు కమిటీలకు అవగాహన కల్పించిన ధర్మపురి సిఐ ఏ.రామ్ నర్సింహారెడ్డిజగిత్యాల జిల్లా ఎస్పీ గౌరవనీయులైన అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులకు గొల్లపల్లిలో గల రెడ్డి సంఘం భవనంలో గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి అవగాహన సదస్సును ఏర్పాటు చేయగా, ఈ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా వచ్చిన ధర్మపురి సిఐ శ్రీ రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాల వద్ద తీసుకునే పలు జాగ్రత్తల గురించి, సూచనలు మరియు సలహాలను ఇచ్చినారు. ముఖ్యంగా మండపాల వద్ద కరెంటు స్తంభాలు కరెంటు తీగలతో జాగ్రత్త ఉండాలని తెలియజేసినారు గణేష్ నిమజ్జనం సమయంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మండపనిర్వాకులకు తెలియజేశారు నవరాత్రి ఉత్సవాలను అందరూ ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని తెలియజేశారు ఇట్టి సందర్భంగా ఎస్ఐ ఏం కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ మండపం నిర్వాహకులు మరియు భక్తులు పోలీస్ వారికి మరియు విద్యుత్తు సిబ్బందికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ధర్మపురి సిఐ గొల్లపల్లి ఎస్ఐ మరియు విద్యుత్ ఏ ఈ గొల్లపల్లి మండల కేంద్రంలో గల పలు గ్రామాల నుంచి సుమారు 120 మంది మండప నిర్వాహకులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చించోడులో ఉచిత కుంగ్ ఫూ కోచింగ్..!

- **కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాబా**
- **1 సెప్టెంబర్ నుండి ప్రారంభం**
- **చించోడు పరిసర గ్రామాలు తండాల ప్రజలకు శుభవార్త**




ఉచిత కుంగ్ ఫూ శిక్షణను అందజేసేందుకు యువ నాయకుడు ముందుకు వచ్చాడు. ప్రస్తుత సమాజంలో ఆత్మ రక్షణ ధ్యేయంగా విద్యార్థినీ విద్యార్థులు యువతీ యువకులు మహిళలు అన్ని వర్గాల వారు ఆరోగ్యంగా ఉండడంతో పాటు కరాటే లో శిక్షణ పొందడం అనివర్యంగా మారిందని చించోడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాబా స్పష్టం చేస్తున్నారు. సెప్టెంబర్ 1 నుండి ఉచిత కుంగ్ ఫూ కోచింగ్ ఇప్పిస్తున్నట్లు ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిరంతరం ఉచితంగా శిక్షణ ఇప్పించేందుకు కార్యక్రమాన్ని మొదలు పెట్టబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాస్టర్ జి రమేష్ నేతృత్వంలో అందరికీ ఉచితంగా శిక్షణ లభిస్తుందని బాబా తెలిపారు. మూమెంట్స్, సెల్ఫ్ డిఫెన్స్, నాన్చాక్ మూమెంట్స్, బేసిక్స్ శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ప్రతీ సోమ, బుధ, శుక్ర వారాలు, ఉదయం: 6 గంల నుండి 7.30 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఆయా గ్రామాల్లో ఉపయోగించుకోవాలని బాబా తెలిపారు. ముఖ్యంగా చించోడు గ్రామంతో పాటు దేవునిపల్లి, అయ్యవారిపల్లి, కంసాన్ పల్లి, భీమారం, చౌలపల్లి, వివిధ తండాలకు ఇది ఎంతో ప్రయోజనాత్మకంగా ఉపయోగపడుతుందని బాబా స్పష్టం చేశారు..

# ఏర్గట్లలో బిపి మండల్ జయంతి వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల మండల )..** ఏర్గట్ల మండల కేంద్రం లో బీసీ రిజర్వేషన్ పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బిందెశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మూడ్ దయానంద్, జూంగల గణేష్ మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్ కై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 15(4),16(4) లలో ఇచ్చిన హక్కు పట్ల బీపీ మండల్ యాదవ్ 1980లో మండల కమిషన్ రిపోర్ట్ ఇవ్వడం ద్వారా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బి సి లకు 27 శాతం రిజర్వేషన్ రావడం జరిగిందని వారు అన్నారు. బిపి మండల్ జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బాబులు,దిబ్బ సుదర్శన్,జుంగల బాజన్న, దొబ్బల రాజేష్, గంగాధర్,జోగు చిన్నయ్య,చిన్న మల్లయ్య యాదవ్, శీను యాదవ్, మారుతి, లక్ష్మణ్, పెద్దగంగారం, గంగాధర్, పుల్లూరు గంగారం, లక్ష్మణ్, తదితరులు, పాల్గొన్నారు.

# ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** సోమవారం నియోజకవర్గంలోని దమ్మపేట ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో, గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో, అశ్వారావుపేటలోని వికెడివిఎస్ రాజు జూనియర్ కళాశాలల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవతో ఇన్స్పైర్, ఇగ్నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా విచ్చేసిన మోటివేషన్ స్పీకర్లు విద్యార్థులకు చదువులో విజయం సాధించేందుకు అవసరమైన సూచనలు అందించారు. సమయాన్ని వృథా చేయకుండా వినియోగించుకోవడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడం, పట్టుదలతో కృషి చేయడం, జీవిత లక్ష్యాలను సాధించేందుకు నిరంతర శ్రమ అవసరం అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి కూడా ప్రతిభావంతులు తయారు చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. పట్టుదలతో ముందుకు సాగితే డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు కావడం సాధ్యమేనని భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని విద్యార్థులకు ఆయన స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్ రంజిత్, శ్రీరామ్, సుధాకర్, ట్రైనర్స్ సంపత్, శ్రావణ్, సురేంద్ర, అయ్యప్ప, జైపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# శంకరన్నా.. కాలనీ కష్టాల్లో ఉందన్నా..

**- ఎమ్మెల్యే వీర్లపల్లికి 5వ వార్డు వాసుల వినతి పత్రం..**



సమస్యలతో కష్టాలలో ఉన్న తమ కాలనీని కాపాడాలని, సమస్యలు తీర్చాలని కోరుతూ పట్టణంలోని ఐదవ వార్డుకు చెందిన న్యూ టౌన్షిప్ కాలనీవాసులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం అందించారు. కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ సమస్యల గురించి ఆయనకు వివరించారు. మాజీ జెడ్పీటిసి వెంకటరామిరెడ్డి, రవీందర్ రెడ్డి, వల్లన్నారాయణ రెడ్డి తదితరులు పార్టీ పట్టణ నాయకులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని కలిశారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే వాడిని వెంటనే తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## వినాయక భక్తబృందం 50 సంవత్సరాల వార్షికోత్సవాలకు రావలసిందిగా ఎంపీ ఈటలకు ఆహ్వానం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి శ్రీ వినాయక భక్త బృందం 50 సంవత్సరాల వార్షిక స్వర్ణోత్సవాల సందర్భంగా కూకట్పల్లి వినాయక భక్త బృందం పెద్దల సూచన మేరకు శ్రీ వినాయక భక్త బృందం తరపున ఆహ్వాన పత్రికను మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కి అందించి పూజా కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావలసిందిగా సోమవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులుకట్టశంకర్ రెడ్డి డి నర్సింగ్ రావు తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

# రూ. 63 లక్షల గంజాయి పట్టివేత

**ముగ్గురిపై కేసు నమోదు....**

**ఇద్దరి అరెస్ట్.. రెండు కార్లు స్వాధీనం.**

**ఏవోబి నుంచి మహారాష్ట్రకు తరలి వెళ్తున్న గంజాయి.**

**సంగారెడ్డిలో స్వాధీనం.**





**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఆంధ్ర ఒరిస్సా బార్డర్ నుంచి రెండు కార్లలో 122.85 కేజీల గంజాయిని తరలిస్తుండగా సంగారెడ్డి డిటిఎఫ్ టీం సోమవారం పట్టుకున్నారు.ఏవోబి నుంచి గంజాయి మహారాష్ట్రకు వెళు తుందనే సమాచారంతో సంగారెడ్డి కంది మండలం చేర్యాల గేటు వద్ద కాపు కాసి మహారాష్ట్రకు చెందిన వాహనాలను నిలిపి తనిఖీలు నిర్వహించారు.కార్లలో పైన చూస్తే.. ఏ రకమైనటు వంటి గంజాయి కనిపించదు. కానీ కారు డిక్కీలోనూ కారు బాడీ కింద ప్రత్యేకమైనటు వంటి అరలు చేయించి గంజాయిని సరఫరా చేస్తున్న విషయాన్ని డిటిఎఫ్ సిఐ దుబ్బాక శంకర్, నజీర్ పాషా సిబ్బంది కలిసి చేదించారు.ఒక కారులో 69.5 కేజీలు, మరో కారులో 53.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్ వహాబ్ సయ్యద్ మహారాష్ట్రకు చెందిన వ్యక్తి తో పాటు ఉమాకాంత్ సబర్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు.చాంద్ మహమ్మద్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ మెదక్ డిప్యూటీ కమిషనర్ జ్. హరి కిషన్ సంగారెడ్డిలోని ఎక్సైజ్ ఎక్సైజ్ సూపరి డెంట్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు.డిటిఎఫ్ టీం సభ్యులతో పాటు సంగారెడ్డి ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ చంద్ర ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ కొనసాగింది.పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకు న్నటు వంటి సంగారెడ్డి డిటిఎఫ్ టీం ను ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాస్ ఖాసీం అభినందించారు.

తెలుగు జాతీయ దినపత్రిక

తెలుగు-వెలుగు

మంగళవారం, 26 ఆగస్టు 2025



# వనమహోత్సవం 100% పూర్తి చేయాలి

**ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం**

**స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ**

**అధికారులు క్షేత్రస్థాయిలోపర్యటించాలి**





**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని కలెక్టర్ పీ.ప్రావీణ్య ఆదేశించారు. నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాంక్ ఏర్పాటు చేసి, ఆన్లైన్‌లో నమోదు తప్పనిసరి చేయాలని సూచించారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హోమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నాటిన ప్రతి మొక్క వృథా కాకూడదని, ప్రతి మొక్కను సంరక్షించడానికి బాధ్యత వహించాలని .వనమహోత్సవకార్యక్రమాన్ని నూరు శాతం పూర్తి చేయాలనిఅన్నారు . ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం (హోమ్ షేడ్స్)ను కూడా సమగ్రంగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలనిఆదేశించారు. జిల్లాలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.రెండు వారాల్లో పట్టణాలు, గ్రామాల్లో శానిటేషన్ వ్యవస్థ అదుపులోకి తీసుకురావాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు కలిసి వసతి గృహాలను జాయింట్‌గా పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలి , విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో మౌలిక అవసరాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలలు, కాలనీల పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి , వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించారు .జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రజలు మట్టి గణపతులనేపూజించుకోవాలని సూచించారు . ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోచాహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలన్నారు .మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతనుకాపాడతాయని ,అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థల కు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, ,జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం.. పర్యావరణాన్ని కాపాడదాం..

**- వినాయక ప్రతిమను ప్రతిష్టించాలనుకుంటున్నారా అయితే పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరి..**

**- శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి..ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుంది.**

**- జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్**




**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆయా మండల కేంద్రాలలో వివిధ మతాలకు చెందిన పెద్దలతో కమ్యూనిటీ లీడర్స్ తో పీస్ కమిటీలు నిర్వహించడం జరిగిందని, ఒకరి మాటసాంప్రదాయాలను మరొకరు గౌరవించి, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ తెలియజేశారు. పర్యావరణానికి హాని కలిగించని, మట్టి వినాయకులను ప్రతిష్టించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. వినాయక ప్రతిమనుప్రతిష్టించదలచినవారు సంగారెడ్డి జిల్లా పోలీసులకు ఆన్లైన్ https://policeportal.tspolice. gov.in/index.htm లింక్ ద్వారా సమాచారంఅందించాలన్నారుయస్.హెచ్.ఒ.లు ప్రతి మండపాన్ని ప్రత్యక్షంగా సందర్శించాలని, అక్కడ మండపాల వద్ద భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. వినాయక ప్రతిష్టాపనకై ఏర్పాటు చేసే మండప నిర్మాణం రోడ్లపై చేపట్టకుండా, జనజీవనానికి ఇబ్బంది లేకుండా మండప యజమానులకు సూచించాలని అన్నారు. భద్రత దృష్ట్యా ప్రతి మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని, ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతి లేదని, ఎవరైన డి.జె. ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై, డి.జె యాజమానులపై చట్టరిత్యాచర్యలుతీసుకుంటామని నిర్వాహకులకు సూచించాలన్నారు. మండప ఏర్పాట్లకు సంభందించి ప్రతి ఒక్కరూ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా పోలీసు అనుమతి తీసుకునేలా చూడాలని, మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించేలా చూడాలని అన్నారు. నిమార్జనం రోజు చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉండే విధంగా సంభందిత శాఖలతో సమన్వయంచేసుకోవాలన్నారు. పాతనేరస్తులను, ముందస్తుగా బైండోవర్ చేయాలని, సమస్యలను సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండి కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడరాదు అన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా ద్వారా వచ్చే పుకార్లను నమ్మరాదని, ఫార్వార్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా, శాంతియుత వాతావరణంలో పండగను జరుపుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేవారికి సంగారెడ్డి జిల్లా పోలీసుల సూచనలు:సంగారెడ్డి జిల్లాలో వినాయక మండపాలను ఏర్పాటు చేయదలచిన ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీసు https://police-portal.tspolice.gov.in/index.htm అనే లింక్ ద్వారా పోలీసు వారికి ముందస్తు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ లింకులో సూచించిన వివరాలు పొందుపరిచిన అనంతరం, పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుంది. ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. వినాయక మండపం ఏర్పాటు చేయదలచిన ప్రదేశం వివరాలతో పాటు నిమజ్జనం చేసే ప్రదేశం, రోజు, సమయం మరియు దారి వంటి వివరాలను కుడా ఈ లింక్ ద్వారా నమోదు చేయవలిసి ఉంటుంది. బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై మరియు కాలిబాటలపైన ప్రతిష్టించరాదు. మరియు ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదు. వినాయక మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనె విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి.వినాయక మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి మరియు భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు.మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల వద్ద, ప్రార్థనా మందిరాల వద్ద పెద్ద శాబ్దాలతో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదు. మరియు ఇతర మతస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వాక్యలు చేయడం, పాటలు పెట్టడం వంటివి చేయరాదు.వినాయక మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి.వినాయక మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి సమయంలో తనిఖీ చేయడా నికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వలంటీర్లు సహకరించాలి. మట్టి వినాయక విగ్రహాలను పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మితిమీరిన విగ్రహ పరిమాణల వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది కావున విగ్రహ పరిమాణాలలో పరిమితులు పాంటించా లి. అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.

# సఖి సురక్ష అభియాన్ ఆరోగ్యమైన విద్యార్థిని, ధైర్యవంతమైన స్త్రీ బలమైన దేశం కార్యక్రమం...

**• పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి జేఎన్టీయు దగ్గర ఇగ్నైట్ జూనియర్ కాలేజీ లో, ప్రైమ్ 9 సీఈవో కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సఖి సురక్ష అభియాన్ కార్యక్రమంలో అమ్మాయిల ఆరోగ్యం, ఇంటిమేట్ హైజీన్, PCOD/PCOS పిసిఒడి, పి సి ఓ ఎస్ వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ విద్యార్థినుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ:హైజీన్ అంటే ఆరోగ్యం, ఆరోగ్యం అంటే ఆత్మవిశ్వాసం, ప్రతి అమ్మాయి తన శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవాల నీ నా శరీరం, నా సంరక్షణ, నా గౌరవం అనేది ప్రతీ ఒక్కరి నినాదం కావాలని సూచించారు.పీసీఓడీ, పిసిఒఎస్ సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, సమయానికి వైద్య సలహాలు తీసుకోవాలని ప్రత్యేకంగా చెప్పారు.విద్యార్థినుల ఆరోగ్యం అంటే సమాజ శ్రేయస్సు, ఆరోగ్యవంతమైన మహిళ సమాజానికి బలం, దేశానికి శక్తి అని పిలుపునిచ్చారు.అలాగే మహిళల కోసం సురక్షిత వాతావరణం, పోషకాహారం, శారీరక వ్యాయామం, రెగ్యులర్ హెల్త్ చెకప్ అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొని విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు.

# రామకృష్ణ వీధిలో మట్టి విగ్రహాల పంపిణీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ సోమవారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మట్టి వినాయక విగ్రహాలు కాలనీలో ఉచితంగా అందజేయడానికి ఎమ్మెల్యే విగ్రహాలు పంపిణీ చేశారు. వెల్ఫేర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు కార్యదర్శి కమిటీ సభ్యులు యూత్ కమిటీ సభ్యులు కాలనీవాసులకు వినాయక విగ్రహాలను కారణవాసులకు అందజేశారు. అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఏ కార్యక్రమానికైనా ముందుండి విజయవంతంగా కమిటీ సభ్యులు కాలనీవాసుల సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాం అన్నారు. కమిటీ సభ్యులు కాలనీవాసులు నాకు బలం వారే బలగం మీ అందరి ఆశీస్సులతో ఏ కార్యక్రమమైనా విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్న చెట్ల కొమ్మలు గాని విద్యుత్తు వైర్లు గాని కేబుల్ వైర్ గాని కాలనీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసివేయడం జరిగింది అన్నారు. మాకు సహకరిస్తున్న వివిధ ప్రభుత్వ అధికారులకు పత్రిక సోదరులకు కాలనీవాసులకు వినాయక చవితి శుభాకాంక్షలను పురేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రావు కమిటీ సభ్యులు జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సుధాకర్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో250 విద్యార్థులకు ఉచితముగా E.N.T స్క్రీనింగ్ పరీక్షలు










**సదాశివపేట ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** స్థానిక ఎంజి బ్యాంకెట్ హాల్లో రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు వ్యక్తిగత వికాసము మరియు కళాశాల విద్య పూర్తయిన అనంతరము రాబోవుకాలంలోఎంచుకోబోయే రంగాలను ఏ విధంగా నిర్ణయించుకోవాలని, దానిమీద ప్రముఖ సైకోథెరపిస్ట్, ఇంటర్నేషనల్ ట్రైనర్, ఒకేషనల్ ఎక్సెలెన్సీ అవార్డు గ్రహీత అయిన డాక్టర్ వసుప్రద కార్తీక్ చే అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్త అయినా డాక్టర్ వసుప్రద కార్తీక్ విద్యార్థులకు తమ గోల్స్ నుఏవిధంగానిర్ణయించుకోవాలి, తమ గోల్స్ ను నిర్ణయించుకునే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అలాగే ప్రస్తుతం సమాజంలో టెక్నాలజీని ఏ విధంగా వాడాలి, ఏ విధంగా వాడొద్దు, ఇంకా అనేక విద్యార్థుల సంబంధమైన విషయాలపై సవివరంగా ఉపన్యసించారు.అలాగే రోటరీ మొయినాబాద్ సర్వీస్ డైరెక్టర్ ప్రముఖ MAA E.N.T ఆసుపత్రి వారు ఐన డాక్టర్ సునీత ఆధ్వర్యంలో 250 విద్యార్థులకు ఉచితముగా E.N.T స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విద్యార్థులకు పై సంబంధ విషయాలలో ఏవైనా ఇబ్బందులు ప్రారంభ దశలో గుర్తించి తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తల గురించి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మొయినాబాద్ రోటరీ క్లబ్ సభ్యురాలు ఓదెల నీలిమ, సదాశివపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు, కార్యదర్శి అశోక్ భూష, క్లబ్ డైరెక్టర్స్, చిల మల్లన్న దిడ్డిగే వినోద్, మఠం రాచన్న స్వామి, తంగడపల్లి లక్ష్మణ్, సుధీర్, చిలుకూరి నరేందర్, బలరాం రాజు, పురం రజనీ ఉజ్వల కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ వారి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలకు కేబుల్, ఇంటర్ నెట్ వైర్ల తొలగింపు

- షాద్ నగర్ విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి
- షాద్ నగర్ పట్టణంలో పలు విద్యుత్ స్తంభాలకు వైర్ల తొలగింపు
- కేబుల్, ఇంటర్నెట్ నిర్వాహకులకు షాక్
- ప్రభుత్వ ఆదేశాలతో కేబుల్ వైర్లను తొలగిస్తున్నట్లు వెల్లడి



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో విద్యుత్ శాఖ స్తంభాలకు అమర్చిన కేబుల్, ఇంటర్నెట్ కు సంబంధించిన కేబుల్స్, ఇతర పరికరాలను విద్యుత్ శాఖ అధికారులు తొలగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నతాధికారుల సూచన మేరకు వీటిని షాద్ నగర్ పట్టణంలో తొలగిస్తున్నట్లు విద్యుత్ శాఖ డీఈ శ్యామ్ సుందర్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ కు తెలంగాణ హైకోర్ట్ ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను ప్రమాదకరంగా కడతామంటే చూస్తూ ఊరుకోమనేలా గట్టిగానే వార్నింగ్ ఇచ్చిన న్యాయస్థానం నేపథ్యంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చోట్లలో ఇంటర్నెట్, కేబుల్ సంస్థలకు సంబంధించిన వైర్లను తొలగిస్తున్నట్లు అధికారి తెలిపారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు విద్యుత్ శాఖ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల ఓ సంఘటనలో విద్యుత్ షాక్ తో హైదరాబాద్ లో కొందరు చనిపోయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సాధించిందని అదేవిధంగా షాద్ నగర్ పట్టణంలో కూడా అనేక విద్యుత్ స్తంభాలకు అనుమతి లేకుండా కేబుల్ వైర్లు ఇంటర్నెట్ వైర్లను పెట్టుకున్నారని ఇష్టానుసారంగా వాటిని చుట్టి ఇతర కార్యకలాపాలకు కూడా ఆటంకం కలిగేలా ఉన్నాయని తెలిపారు. విద్యు శాఖ సిబ్బంది స్తంభాలపై ఎక్కి ఏవైనా మరమ్మత్తులు చేయాలంటే కూడా ఎంతో ఇబ్బందికరంగా మారిందని సొంత శాఖ పనులు కూడా చేసుకోవడం కూడా కష్టంగా ఉందని తెలిపారు. స్తంభాలకు ఇంటర్నెట్ కేబుల్ వైర్లు చుట్టడం ఆ తర్వాత వాటిని అలాగే వదిలేయడం లాంటి సమస్యలు చాలా ఒప్పందం అవుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాద్ నగర్ పట్టణంలో కేబుల్ వైర్లను విద్యుత్ స్తంభాల నుండి వేరు చేసి తొలగిస్తున్నామని డి శ్యాంసుందర్ రెడ్డి మీడియాకు తెలిపారు.

**అసలేం జరిగింది..** ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ స్తంబాలను కేబుల్, ఇంటర్నెట్ వైర్లతో నింపకూడదని హైకోర్ట్ ఇటీవలే ఆదేశించింది. ఇలా విద్యుత్ శాఖ కేబుల్ వైర్స్ తొలగింపుకోసం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఇప్పటికే కొన్నిప్రాంతాల్లో కేబుల్ వైర్ల తొలగింపు ప్రక్రియ కొనసాగుతుండగా హైకోర్టు ఆదేశాలతో ఇది హైదరాబాద్ వ్యాప్తంగా జరగనుంది. ఇప్పుడు షాద్ నగర్ లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

**ఎందుకు కేబుల్ వైర్ల తొలగిస్తున్నారు** హైదరాబాద్ రామంతాపూర్ లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చేపట్టిన ఊరేగింపు విద్యుత్ ప్రమాదంతో విషాదాంతమయ్యింది.




మనుషులు లాగుతున్న రథం విద్యుత్ తీగలకు తాకడంతో ఒక్కసారిగా కరెంట్ షాక్ తగిలి ఐదుగురు మరణించారు... మరికొందరు తీవ్ర గాయాలతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు విద్యుత్ స్తంభాలకు వేలాడదీసిన కేబుల్ వైర్లే కారణమని అధికారులు గుర్తించారు. దీంతో ప్రభుత్వం సీరియస్ యాక్షన్ చేపట్టింది... నగరంలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని విద్యుత్ శాఖను ఆదేశించింది. దీంతో హైదరాబాద్‌లో కేబుల్ వైర్స్ తొలగింపు ప్రక్రియ ప్రారంభమయ్యింది. ప్రభుత్వ నిర్ణయంతో కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ ఆందోళనకు గురవుతున్నారు. విద్యుత్ శాఖ కేబుల్ వైర్లు తొలగించడంతో వారి సర్వీసులకు అంతరాయం ఏర్పడటంతో కస్టమర్ల నుండి కంప్లైంట్స్ ఎక్కువయ్యాయి. దీంతో ప్రభుత్వం వైర్ల తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆదేశాలివ్వాలంటూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇలా ఎయిర్ టెల్ సంస్థ దాఖలుచేసిన పిటిషన్ (శుక్రవారం) న్యాయస్థానం విచారించింది. ఈ సందర్భంగా రామంతాపూర్ ఘటనను గుర్తుచేస్తూ ఎమోషనల్ కామెంట్స్ చేసిన న్యాయమూర్తి కేబుల్ వైర్ల తొలగింపు నిర్ణయాన్ని సమర్ధించారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా.. హైకోర్టు సీరియస్** విద్యుత్ స్తంభాలకు కేబుల్ వైర్లను వేలాడదీస్తూ, ఇష్టం వచ్చినట్లు వైర్లను లాగి కనెక్షన్లు ఇచ్చుకుంటామంటే కుదరదని ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లను న్యాయస్థానం హెచ్చరించింది. రామంతాపూర్ లో విద్యుత్ షాక్ తో ఐదుగురు చనిపోయిన ఘటనను న్యాయమూర్తి జస్టిస్ నగేష్ ప్రస్తావించారు. పుట్టినరోజునాడే మరణించిన తండ్రికి 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టాడంటూ న్యాయమూర్తి ఎమోషనల్ వ్యాఖ్యలు చేశారు. తండ్రితో కలిసి ఆనందంగా కేక్ కట్ చేయాలనుకున్న బాలుడు కన్నీరుపెడుతూ





తలకొరివి పెట్టాడని జస్టిస్ నగేష్ ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు.దారుణ ప్రమాదం జరిగి మనుషులు చనిపోతే తమ తప్పేమీ లేదన్నట్లుగా ఎవరికివారు చేతులు దులుపుకుంటే ఎలా అని జస్టిస్ ప్రశ్నించారు. అమాయక ప్రజల ప్రాణాలు పోయాయి... దీనికి బాధ్యులెవరు అని పిటిషనర్లను నిలదీశారు. ఇలాంటి ఘటనలు జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి పేర్కొన్నారు. అందుకే జిహెచ్ఎంసి నుండి లైసెన్స్ తీసుకున్న కేబుల్స్ తప్ప మిగతావి విద్యుత్ స్తంభాలకు ఉంచకూడదని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆదేశించారు..

---

# రెవిన్యూ సిబ్బందా మజాకా..!






**చేయి తడపనిదే కాగితం కదలదు**

**ఆమ్యమ్యాలు లేనిదే పని జరగదు**

**రైతుల వద్ద, ప్రజల వద్ద డబ్బులు అడిగే స్టైలే వేరు**

**పిటి రౌండప్ కోసం ఎకరాకు ఏకంగా లక్షన్నర డిమాండ్**

**ఫరూక్ నగర్ 'రెవెన్యూ'లో అవినీతి బాగోతం..**

**భూ సమస్యల పరిష్కారానికి రూ.లక్షల్లో డిమాండ్**

**రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిందన్న ఆరోపణలు**

రెవెన్యూ శాఖలో అవినీతి పెరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల అక్రమ రిజిస్ట్రేషన్లు, సిబ్బంది చేతివాటం, అనేక ఘటనల్లో పట్టుబడే సిబ్బంది సంఘటనలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొందరు సిబ్బంది లంచాన్నీ ఖరీదైనదిగా మార్చేశారనే చర్చ నడుస్తున్నది. కొన్ని సందర్భాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం ఎకరాకు రూ.లక్ష వరకు డిమాండ్ చేస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. దీంతో అధికారుల తప్పిదం వల్లనో, సాంకేతిక కారణాల వల్లనో ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించుకోవడం రైతులు, భూ హక్కుదారులకు తలకుమించిన భారంగా మారింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో కొన్ని కార్యాలయాల పరిస్థితి ఒకలా ఉంటే హెడ్ క్వార్టర్ ఫరూక్ నగర్ మండల కార్యాలయంలో ఇదే పరిస్థితి నెలకొన్నది. భూ సమస్యల పరిష్కారానికి, రైతులకు మెరుగైన సేవలందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా.. కొందరు అవినీతి సిబ్బంది వల్ల రెవెన్యూ శాఖ బద్నాం అవుతున్నదనే చర్చ నడుస్తున్నది. ఇటీవల చిలకమర్రి కి చెందిన నర్సింహారెడ్డి మరో మహిళా భూమిని దొంగ రిజిస్ట్రేషన్ చేసిన ఉదంతంలో ఈ కార్యాలయంలోనే కొందరు చక్రం తిప్పారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటన తర్వాత ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ పార్థసారధి సుదీర్ఘ సెలువుపై వెళ్ళిపోయారు.ఆ తరువాత మొత్తం కార్యాలయ వ్యవహారాలన్నింటిని డిప్యూటీ ఎమ్మార్వో ఆనంద్ సింగ్ బుజస్కందాలపై పడింది. ముఖ్యమైన అధికారి రెగ్యులర్ గా లేకపోవడంతో సిబ్బంది ఇష్టా రాజ్యాంగ మారింది.

**ఎకరాకు రూ. లక్ష వరకు..** ఇటీవల మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతులు తమ కుటుంబ సభ్యులకు చెందిన భూ వ్యవహారంలో పిటి రౌండప్ చేయడానికి ఓ 10 ఎకరాల కోసం కార్యాలయాన్ని ఆశ్రయించారు. అక్కడ ఓ సిబ్బంది ఎకరాకు లక్షన్నర డిమాండ్ చేశారు. దీంతో ఆ భూమి ఓ బిజెపి అగ్ర నాయకుడికి చెందిందని ఆయన వద్ద లక్షణాల లంచం అడిగితే ఎలా అని ప్రశ్నించిన సిబ్బందికి అలా అయితే మీరే చూసి ఇవ్వండి ఎకరాకు లక్ష చేసుకోండి అంటూ డిస్కౌంట్ కూడా ఇవ్వడం గమనర్హాం. పైగా సదరు సిబ్బంది విషయం బయటికి ఒకగా కొంతమంది రాజకీయ నాయకులతో మీడియా ప్రతినిధులకు ఫోన్లు కూడా చేయించడం బట్టి అర్థం అవుతుంది. మాకు కూడా బ్యాక్ గ్రౌండ్ ఉంది ఎవరు ఏం చేయలేరు మేము కూడా పొలిటికల్ గా సపోర్ట్ తీసుకుంటాం అంటూ ఓ ప్రజా ప్రతినిధి పేరు ఏకంగా రెవిన్యూ సిబ్బంది చెప్పడం గమనార్హం.

**లీడర్ చెప్పినా..** బిజెపి లీడర్ భూమికి సంబంధించి పిటి రౌండప్ కోసం ఆశ్రయించగా ఎకరాకు లక్షణాల డిమాండ్ చేసి చివరకు చూసి ఇవ్వమనండి అంటూ కుప్పమనసులు చేసుకున్న రెవెన్యూ అధికారి తీరు పై అధికారులకు కూడా తెలియ వచ్చింది. సదరు లీడర్ మీడియా ప్రతినిధి దృష్టికి తీసుకురాగా ఈ విషయం బయటకి పొక్కింది.ఇటీవల ఒక వ్యక్తి డేటా కరెక్షన్ కోసం అప్లయ్ చేసుకున్నాడు. దరఖాస్తును పరిశీలించమని తనకు తెలిసిన రెవెన్యూ సంఘం లీడర్ తో సదరు మండల అధికారికి ఫోన్ చేయించుకున్నాడు. అయితే సదరు సిబ్బంది రిపోర్ట్ రాసి 'డిమాండ్' చేయడం విశేషం. ఇటీవల ఓ దరఖాస్తు పరిశీలనకు ఎంతో ఒత్తిడి తీసుకొస్తే.. రికార్డులు రాసి సరి చేయాల్సిన పనికి ఫీల్డ్ విజిట్ కూడా చేశారు. కానీ రిపోర్టు మాత్రం పెండింగు పెట్టారు. 'రిపోర్ట్ తయారు చేస్తాం. కానీ మీరు ఏం నిర్ణయించుకున్నారు' అని దరఖాస్తుదారుడికి అడిగారు. 'నిర్ణయం మీదే కదా. న్యాయం జరిగేటట్టు మీరే రిపోర్ట్ రాయాలి' అని బాధితుడు రిప్లయ్ ఇచ్చాడు. ఏం నిర్ణయించుకున్నారన్న ప్రశ్న అంతర్లీనం ఎవరికైనా అర్థమవుతుంది. ఐఏఎస్ అధికారులు ఫోన్ చేసినా న్యాయమైన ఫైళ్లను పరిశీలించేందుకు కొందరు ఆఫీసర్లు ససేమిరా అంటున్నట్టు సమాచారం. అదేవిధంగా బూర్గులలో ఓ వివాదాస్పద వ్యవహారంపై పంచనామా జంపిన సదర సిబ్బంది సాక్షుల ముందే సంతకాలు చేసి రిపోర్టు ఇవ్వాల్సి ఉండగా మరి సదరు సిబ్బంది ఎందుకు రిపోర్ట్ ఇవ్వకుండా సంతకాలు చేయకుండా ఆపారు వారికే తెలియాలి.

**రిజెక్ట్.. కాలయాపన** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలో సిబ్బంది చేసే ప్రతి పనికి కాలయాపన జరుగుతుంది. దీని వెనుక పెద్దతతంగమే నడుస్తుంది. అడిగినని డబ్బులు చెల్లిస్తే వెంటనే పనులు చకచగా జరిగిపోతాయి చిన్న కాగితం కూడా బయటికి రావాలంటే సిబ్బంది చేయి తడపాల్సిందేనని బాధితులు అంటున్నారు. గతంలో ఇందులో పనిచేసే ఉద్యోగి పై అనేక ఆరోపణలు వచ్చినప్పటికీ విచారణ పేరిట కాలయాపన చేయడంతో ప్రస్తుతం అదే సిబ్బంది రికార్డుల విషయంలో తారుమారు చేస్తూ యదేచ్చగా కొనసాగుతున్నట్లు సమాచారం. మరో మహిళా సిబ్బంది అనేక పనులు చేయాల్సి ఉండగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ తర్వాత బేరాలు కుదుర్చుకొని బయట వ్యక్తితో పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో సిబ్బంది ఇలాగే వ్యవహరిస్తే అతనిపై ఆరోపణలు రాగానే స్థానిక ఆర్డిఓ సరిత స్పందించి వెంటనే అతన్ని ఇతర మండలానికి బదిలీ చేశారు. ప్రస్తుతం మరో ఉద్యోగిని కూడా ఇదేవిధంగా వ్యవహరిస్తుండడంతో ఆర్డీవో ఇలాంటి చర్యలు తీసుకుంటారని ప్రజలు బాధితులు ప్రశ్నిస్తున్నారు. పెద్ద పెద్ద లీడర్లకు కూడా డిస్కౌంట్లు ఇచ్చి లంచాలు పుచ్చుకునే స్థాయికి ఫరూక్ నగర్ మండల కార్యాలయం ఎదిగింది. పైగా తమకు పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉంది అంటూ పేర్కొనడం గమనార్హం. డబ్బులు ఇస్తేనే సకాలంలో పనులు జరుగుతాయి ఇవ్వకపోతే కాలాయాపన రిజెక్ట్ ఇతర కారణాలు చూపిస్తారు. చిల్లిగవ్వ ఆయా ఫై లలో రాలేదు అంటే ఆ తర్వాత సమస్య పరిష్కారంపై ఫాలో అప్ చేయడం సిబ్బంది మానేస్తారు. రైతులకు న్యాయం చేసేందుకు అధికారులు మానవతా దృక్పథంతో ఫాలో చేసి పరిష్కరించేందుకు కృషి చేయాలి. కానీ రిపోర్ట్ పంపామని చేతులు దులిపేసుకుంటారు. ఏండ్లుగా పదుల సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరిస్తూనే ఉన్నారు. ఇలాంటి కేసులు ఎన్నెన్నో ఉన్నాయి. బాధిత రైతులకు అండగా నిలవాల్సిన కింది స్థాయి అధికారులు కాలయాపన చేయడానికే మొగ్గు చూపిస్తున్నారు. కేవలం ఒక్క అధికారి ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి ఇటీవలే బదిలీలు జరగగా నాగయ్య ఇక్కడ తాసిల్దారుగా వచ్చారు. ప్రస్తుతం పరిస్థితి మారుతుందా లేదా చూడాలి ప్రతి పనికి పైసలు అడుగుతున్నారని మండల రెవెన్యూ సిబ్బందిపై ఆరోపణలు మిన్నంటాయి. ఒక్క పీటీ రౌండప్ కోసమే ఎకరాకు లక్షల అడిగి కొంత డిస్కౌంట్ ఇస్తామని చెప్పిన సిబ్బంది తీరుపట్ల వివాదం రేగుతుంది. సదరు బాధితుడు ఫోన్ చేసి మీడియాకు ఈ విషయం తెలిపారు. ఇంత బరితెగించి డబ్బులు అడగడం ఎందుకు లక్షలాది రూపాయలు రైతుల వద్ద ఉంటాయా.. మార్కెట్లో ఉన్న భూముల ధరలను దృష్టిలో పెట్టుకొని ప్రతి పనికి ఇంత పైసా అని వసూలు చేస్తున్నారని చెప్తున్నారు. ఉద్దేశ్యపూర్వకంగానేకార్యాలయ సిబ్బంది తమ హస్తవాటాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు మిన్నటుతున్నాయి..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
మంగళవారం, 26 ఆగస్టు 2025



# షాద్ నగర్ పేరు చెబితే క్రీడలు గుర్తుకు రావాలి





**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**క్రీడలకు సొంతంగా రూ. 2లక్షల అందజేత**

**క్రికెట్ కిట్ల కోసం రూ.1లక్ష**

**చెస్, వాలీబాల్ క్రీడాకారులకు చెరో పాతికవేల డబ్బులు అందజేత**

**క్రీడలకు ఎమ్మెల్యే కృషినీ అభినందిస్తున్న క్రీడాకారులు**

తెలంగాణ రాష్ట్రంలో క్రీడల పేరు చెబితే షాద్ నగర్ ప్రాంతం పేరు గుర్తుకురావాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. సోమవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో క్రీడలకు సంబంధించి ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. రూ 2 లక్షలు క్రీడాకారులకు నగదు అందజేశారు. క్రికెట్ కిట్ల కోసం షాద్ నగర్ క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు కబీర్ మరియు క్రికెట్ కోచ్ చిన్న (రవితేజ)కి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో క్రికెట్ క్రీడాకారుల ఆధ్వర్యంలో క్రికెట్ కిడ్స్ మెటీరియల్ కి 1లక్ష రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ ప్రాంతానికి చెందిన అథ్లెట్ క్రీడాకారుడు శంకర్ మనకు ఆదర్శం కావాలని సూచించారు. **చదరంగం క్రీడాకారులకు..** అదేవిధంగా షాద్ నగర్ చెస్ అకాడమీ నిర్వాహకులు మరియు చెస్ కోచ్ వానరసి జగన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో చదరంగం క్రీడాకారుల ఆధ్వర్యంలో చెస్ బోట్సు టైమర్స్ మెటీరియల్ కి 25వేల రూపాయలు అందివ్వడం జరిగిందనీ జర్నలిస్ట్ జగన్ మీడియా తెలిపారు. క్రీడల కోసం ఎమ్మెల్యే శంకర్ పడే తాపత్రయం తమను ఎంతో ముగ్గులను చేస్తుందని పేర్కొన్నారు. **షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్‌కు సాయం** షాద్ నగర్ వాలీబాల్ అసోసియేషన్ నిర్వాహకులు వాలీబాల్ కోచ్ ఉస్మాన్ కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి చేతుల మీదగా చేగూర్ అంజయ్య గౌడ్ సహకారంతో వాలీబాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్టు తదితర మెటీరియల్ కోసం రూ.25000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **వరు మమ్మల్ని ఇలా గుర్తించలేదు**ఎవరు మమ్మల్ని ఇలా ఆర్థికంగా గుర్తించలేదని తమ అవసరాలకు అనుగుణంగా ప్రోత్సహించలేదని క్రికెట్ క్రీడాకారులు చిన్న చెస్ క్రీడాకారుడు కోచ్ వారణాసి జగన్ అదేవిధంగా వాలీబాల్ కోచ్ ఉస్మాన్ తదితరులు అభిప్రాయపడ్డారు. క్రీడలను ప్రశంసించడమే కాకుండా క్రీడాకారులకు అవసరమైన సామాగ్రిని అందజేయడంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుంటారని వారణాసి జగన్ పేర్కొన్నారు. పలు సందర్భాల్లో చెస్ క్రీడల కోసం ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అదే విధంగా అన్ని క్రీడలకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో 2.75 కోట్లతో మినీ స్టేడియం అత్యాధునికరణ వసతులతో శంకుస్థాపన చేయడం కూడా ఈ ప్రాంత క్రీడాకారులు మర్చిపోలేరని పలువురు క్రీడాకారులు ఎమ్మెల్యే కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..



## ఇంటింటా మొక్కలు నాటుదాం: నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి మున్సిపాలిటీ వార్డ్ నెంబర్ 24 లో నిర్మల జగ్గారెడ్డి చే సోమవారం వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా ఇంటింటా మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ నుండి ప్రతి ఇంటికి పండ్ల మొక్కలు, పూల మొక్కలు పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగింది అని,రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన మహోత్సవం కార్యక్రమం లో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది అని తెలిపారు. పంపిణి చేసిన మొక్కలను కాపాడుతూ పర్యావరణ ని రక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మేనేజర్ సూర్య ప్రకాష్ , సాజిద్ , వార్డ్ ఆఫీసర్ ఫర?న్ మరియు మున్సిపల్ సిబ్బంది ఫాల్గొన్నారు ఇంటింటా మొక్కలు నాటుధాం - సంగారెడ్డి పట్టణన్నీ పచ్చదనం గా ఉంచుదాము.

## కూకట్పల్లి గజానంద్ యూత్ ఆధ్వర్యంలో ఆగమన్ కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి గ్రామంలోని కుమ్మరి బస్తీ గజానంద్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వినాయకునికి ఆగమన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బ్యాంకుల భద్రతా చర్యలపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బ్యాంకర్లతో సమావేశం..

**బ్యాంకులలో సిసి కెమెరాలను, వాల్ సెన్సార్ లను ఏర్పాటు చేసి, భద్రతను బలోపేతం చేయాలి..**

**సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బ్యాంకులు, పోలీస్ శాఖ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..**

**ఖాతాదారులు ఎటువంటి పరిస్థితుల్లోనూ OTP, PIN, పాస్‌వర్డ్‌లు ఇతరులకు చెప్పరాదు.. జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**




**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ బ్యాంక్ లకు చెందిన మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్లతో బ్యాంకుల భద్రత పై సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. బ్యాంక్ లలో భద్రత, సైబర్ నేరాలలో రీఫండ్ ప్రక్రియలో స్పందించవలసిన తీరు, సైబర్ మోసగాళ్ల ఖాతాల ఓపెయింగ్ లో తీసుకోవలసిన చర్యల గురించి బ్యాంకర్స్ తో చర్చించడం జరిగింది. ప్రతి బ్యాంకులో ప్రధానంగా సిసిటీవి కెమెరాలు పనిచేసే విధంగా చూసుకోవాలని, సిసి కెమెరాలు సెన్సార్ మోషన్ ఉండే విధంగా చూడాలని, సెక్యూరిటీ అలారమ్స్ పనిచేస్తున్నాయ లేదా అని చెక్ చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఆయుధాలు కలిగిన సిబ్బందిని సెక్యూరిటీ గా నియమించుకోవాలని అన్నారు. బ్యాంక్ నుండి పోలీసు స్టేషన్ ఎంత దూరంలో ఉందని, పోలీసు స్టేషన్, అధికారుల ఫోన్ నెంబర్స్ తదితర వివరాలను సిబ్బంది తెలుసుకొని ఉండాలని అన్నారు. తరుచూ సెక్యూరిటీ అడిట్స్ జరిగే విధంగా చూడాలని, ఆధునిక సాంకేతికతను కలిగిన సెన్సార్ లను బ్యాంక్ లలో అమార్చాలని, విలువైన సమాచారాన్ని అందరితో షేర్ చేయవద్దని సూచించారు. అత్యవసర సమయాలలో డైల్ 100 చేయాలన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి, బ్యాంక్ అధికారులు OTPలు అడగరని, అనవసర లింక్స్ షేర్ చేయరని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త అకౌంటు ఓపెనింగ్ కోసం వచ్చిన వ్యక్తుల ఫోన్ నంబర్స్, ఆధార్ తదితర వివరాలను అడిగిన తర్వాతనే ఖాతాను ఓపెన్ చేయాలని సైబర్ నేరగాళ్లు తప్పుడు ఫోన్ నెంబర్స్ తో అమాయక ప్రజల పేర్లతో ఖాతాలను తెరిచి, వివిధ రకాల సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలలో బాధితులకు అంధించే రీఫండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రీఫండ్ ప్రక్రియలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. వివిధ రకాల బ్యాంక్, ATM దొంగతనాలు, సైబర్ నేరాలకు సంబంధించి కేసు స్టడీ లను చెపుతూ.. అప్రమత్తంగా ఉండాలనై అదే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ మోసాల గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ మీటింగ్ నందు డి4సి డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, వివిధ బ్యాంక్ లకు చెందన సుమారు 100 మంది మేనేజర్స్, అసిస్టెంట్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర పార్క్ వద్ద సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న వీరమల్ల కేశవరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఇంద్ర పార్క్ వద్ద "సత్యాగ్రహ దీక్ష" చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బీసీ నాయకులు వీరమల్ల కేశవ రావు సంఘీభావం తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణమోహన్ రావు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, మహాత్మ జ్యోతిబాపూలే రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ సత్యనారాయణ రావు, తదితర బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### హైదరాబాద్ - నాందేడ్ నేషనల్ హైవేపై అండర్‌పాస్‌ల, ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 25 తెలుగు వెలుగు ప్రతినిధి:** నేషనల్ హైవేపై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలని పలుమార్లు నేషనల్ హైవే అథారిటీకి విజ్ఞప్తి చేసిన మంత్రి..ఈ నేపథ్యంలో అండర్‌పాసుల, ఫ్లైఓవర్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్‌హెచ్‌ఏఐ.. అండర్‌పాసులు ఫ్లైఓవర్లు ఎక్కడెక్కడ నిర్మించాలో నిర్ణయించడానికి పరిశీలన కోసం వచ్చిన ఎన్‌హెచ్‌ఏఐ ఉన్నతాధికారులు యాక్సిడెంట్లు జరుగుతున్న ప్రాంతాలను స్వయంగా చూపించి, ఆయా ప్రాంతాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్ల నిర్మాణ ఆవశ్యకతను అధికారుకు వివరించిన మంత్రి..ముస్లాపూర్ బొడ్మెట్ పల్లి చౌరస్తా వద్ద యాక్సిడెంట్ స్పాట్లను అధికారులకు చూపించిన మంత్రి..ఎన్‌హెచ్ అధికారులనుకూర్చోబెట్టుకునితానే స్వయంగా కారు నడుపుతూ అధికారులకు సూచనలు చేసిన మంత్రి..

## ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలలో 42% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగా సంస్థ అధ్యక్షులు కొడపాక కుమారస్వామి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్, కార్యనిర్వక అధ్యక్షులు జీ. బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, పృథ్వి గౌడ్, రామ్ మూర్తి గౌడ్, నంద గోపాల్ రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ హిమదుర్గ అమ్మవారి దేవాలయం 25వ వార్షికోత్సవ వేడుకలు...

**- ప్రత్యేక పూజలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ దంపతులు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా దగ్గరలో ఉన్న శ్రీ హేమ దుర్గ అమ్మవారి దేవస్థానం 25వ వార్షిక ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారినీ ఆలయాన్ని పూలమాలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బండి రమేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు హెూమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతో షాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**● లాగిన్‌లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ఆగస్టు 25:–** అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను పెండింగ్ లో లేకుండా ఆడిట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 13, పత్తికొండ ఆర్డీఓ వద్ద 6, కర్నూలు ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, హౌసింగ్ పీడీ ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని గడువు లోపు పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అర్జీలు రీ ఓపెన్ కాకుండా అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**● జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 96 ఫిర్యాదులు.**



**కర్నూలు ఆగస్టు 25:–** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై విచారణ జరిపి త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. సోమవారం కర్నూల్ కొత్తపేటలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ హుస్సేన్ పీరా , సీఐ లు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘం ప్రమాణ స్వీకారం




**కడప ఆగస్టు 25:–** కడపలోని కాలువ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘం చైర్మన్ .కృష్ణ రెడ్డి మరియు డైరెక్టర్ల ఆకుల గోపినాథ్,వల్లెపు లక్షిదేవి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్ ,కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం చేసిన కొత్త పాలకవర్గ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతు సేవా సంఘం రైతుల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేట్ సుబ్బా రెడ్డి గారు,రమణ,తోట వెంకటసుబ్బయ్య,మోడమీద పల్లి సురేష్, రైతులు,సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉచితంగా సైకిల్ పంపిణీ




**కడప ఆగస్టు 25:–** దేవునికి స్తోత్రం, అందరికీ ప్రభువు నామములో వందనములు. పీపుల్స్ వెల్ఫేర్ సంస్థ కడప నగరం ప్రకాష్ నగర్ లో నున్న మిషనరీ కౌన్సిల్ చర్చ్ నందు వికలాంగులకు ఉచితముగా వీల్ చైర్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టరు రెబ్బవరపు జెస్సి రాష్ట్ర నాయకులు ఇజ్రాయెల్ జిల్లా నాయకులు జోసెఫ్ అబ్రహాం మరియు సంస్థ మాస్టర్ ట్రైనర్లు, వికలాంగులు వారి బంధువులు పాల్గొన్నారు. కార్యక్రమమంతయు దేవుని నామమునకు మహిమకరముగా జరిగినది.

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దాం

**● కలెక్టరేట్‌లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ఆగస్టు 25:–** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి వినాయకులను జిల్లా కలెక్టర్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రసాయనాల తో తయారు చేసే విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి హాని జరిగిందని, అందువల్లప్ర జలు పర్యావరణానికి హాని జరగకుండా మట్టి వినాయకులను పూజించాలని కోరారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారు చేసిన 800 మట్టి వినాయకుల విగ్రహాలను కలెక్టర్ కార్యాలయం లో పంపిణీ చేయడం ప్రారంభించడం జరిగింది. ముందుగా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ మరియు పీజీఆర్ఎస్ కు వచ్చిన ప్రజలకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ అభినందించారు.ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించడానికి గాను అనేక చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా 3000 పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి కలెక్టరేట్ లో 800 విగ్రహాలు ఉచితంగా పర్యావరణహిత సంచిలో అందజేశామని తెలిపారు.కర్నూలు సి– క్యాంప్ సెంటర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం దగ్గర 2200 పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, డిఆర్ఓ వెంకటనారాయ ణమ్మ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ కిషోర్ రెడ్డి, డి ఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, డిడి మైన్స్ రాజశేఖర్,జెడ్ఎం ఇండస్ట్రీస్ మధుసూదన్, ఏవో శివరాముడు, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పి సి బి పవన్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# అవయవాలులేని వికలాంగుల కడుపు కొట్టడమేనా సుపరిపాలన అంటే...

**● వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్**



**పులివెందుల అర్బన్ ఆగస్టు 25:**రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్లు తొలగించినందుకు నిరసనగా వికలాంగుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం అంబకపల్లి రోడ్డు లోని మినీ సెక్రటేరియట్ నందు గల ఆర్డీవో కార్యాలయం ఎదుట దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. అన్యాయంగా తొలగించిన నిజమైన వికలాంగుల పెన్షన్లు అర్హులైన వారికి పునరుద్ధరించాలని, ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చేందుకు కూటమి నాయకులు పెన్షన్ మొత్తాన్ని 15వేలు, 6వేల రూపాయలకు ఎవరూ అడగకపోయినా బూటకపు హామీలు ఇచ్చి, అధికారంలోకి రాగానే ఉన్న పెన్షన్లను తొలగించి దివ్యాంగుల కడుపు కొట్టడం ఎంతవరకు న్యాయమని, ఇదేనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెబుతున్న సుపరిపాలన? అని సూటిగా ప్రశ్నించారు?కాళ్లు, చేతులు, కళ్ళు కోల్పోయి దయనీయమైన పరిస్థితుల్లో జీవిస్తున్న వికలాంగుల పొట్టకొట్టి, సూపర్ సిక్స్ అంటూ ఇతర వర్గాలకు సొమ్ములను ధారపోయడం ఎంతవరకు సమంజసమని, వికలాంగుల ఉసురు తగులుకొని ఇటువంటి ఫాసిస్టు ప్రభుత్వాలు పతనమయ్యే రోజులు మరెంతో దూరంలో లేవని, రీవెరిఫికేషన్ పేరుతో నిజమైన నడవలేని, చూపులేని, మాట, వినికిడి లేనివారు, చివరకు మానసిక వికలాంగుల పెన్షన్లు కూడా అవినీతి డాక్టర్ల కబంధహస్తాలతో, టార్గెట్ ప్రకారం తొలగించడం జరిగిందని, వెంటనే వీటన్నిటిని పునరుద్ధరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, వికలాంగుల సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం ఆర్డీవో చిన్నయ్య దివ్యాంగుల వద్దకే వచ్చి వారినుంచి వినతిపత్రం స్వీకరించి, పెన్షన్లు కోల్పోయిన వారి పత్రాలను తీసుకుని ప్రభుత్వానికి పంపి, అర్హులైన వికలాంగులకు త్వరితగతిన పెన్షన్లు పునరుద్ధరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్డీవో ఇచ్చిన హామీతో దివ్యాంగులు నిరసన దీక్షను విరమించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి, మున్సిపల్ కమిషనర్ రాములుకు వినతిపత్రం అందించి, మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని కోరారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘాల ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు శీలం సునీల్ కుమార్, రామకృష్ణ, చాగలేటి శివప్రసాద్ చాగలేటి ఉమాదేవి, రామసుబ్బయ్య రామాంజనేయులు, ఈశ్వరయ్య, రవి, అశ్వని, స్వర్ణలత, తులసి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవస్థానంను అభివృద్ధి చేయాలి



**ప్రొద్దుటూరు ఆగస్టు 25:–** బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ఆలయంలో ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ గా దాదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కమిటీ మెంబర్లుగా పి.రాధ, జి.రాజేశ్వరి, సి.సావిత్రి, ఆర్.ప్రసాద్, జి.శివనాగిరెడ్డి, వై.శ్రీనివాసుల రెడ్డి, ధనుంజయ శర్మ, ఎక్స్ అఫీషియో మెంబర్ గా లక్ష్మినారాయణ శర్మప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని విషయాలు దైవానుగ్రహంతోనే జరుగుతాయని వివరించారు. ప్రతి ఒక్కరూ దేవునికి దగ్గరయ్యే ప్రయత్నం చేయాలని సూచించారు. తిరుమల తిరుపతి తర్వాత అంతటి మహిమాన్విత, పురాతన ఆలయం ఈ బొల్లవరం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం అని, ఈ ఆలయాన్ని గత పాలకమండలిల స్ఫూర్తిగా ఈ పాలకమండలి అభివృద్ధి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత తొలి ఆలయ పాలక మండలి ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సురేష్ నాయుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు వి.ఎస్. ముక్తియార్, ఆసం రఘురామి రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, చెన్నమరాజు పల్లె సహకార సంఘం చైర్మన్ పల్లేటి చంద్రశేఖర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, లింగాపురం ఏజీఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, వద్ది బాలుడు, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ రమణ, యనమల సుబ్బారెడ్డి, యనమల రాజా, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# వినాయక చవితి విగ్రహాలకు మండపాలకు అనుమతులు తప్పనిసరి

**● మండల ప్రజలు పోలీసుల సేవలు వినియోగించుకోవాలి**

**చెన్నూరు ఆగస్టు 25:–** వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాలు పెట్టుకోవడానికి అలాగే మండపాలకు సంబంధించి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వీటికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని సీఐ ఎం కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మండల పరిధిలోని ప్రజలు ఎలాంటి ఖర్చు లేకుండా పోలీసు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర ఊరేగింపు సమయంలో ఎలాంటి అశ్లీల నృత్యాలు చేయరాదని అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా రాత్రి 10 గంటలు దాటిన తరువాత ఎలాంటి డీజేలు, మైకులు పెద్దపెద్ద సౌండ్‌లతో పెట్టరాదని ఈ విషయాలను వినాయక చవితి కమిటీ గ్రహించాలని తెలియజేశారు.కులమతాలకతీతంగా వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకోవాలని వినాయక నిమజ్జనం జరిగే రోజు విగ్రహాలను తీసుకొనిపోయే వాహన డ్రైవర్లు ఎట్టి పరిస్థితిల్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. చిన్నపిల్లలను నిమజ్జనం వద్దకు తీసుకువెళ్లరాదని, నిమజ్జనం చేసేవారు ముందుగా వారి రూట్ మ్యాప్ ను పోలీసులకు తప్పనిసరిగా తెలియజేయాలని,మనం చేసే పండుగ మంచి కోసమై ఉండాలే కానీ చెడు కార్యక్రమాలకు గొడవలకు దారి తీయకూడదని తెలిపారు.ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా తమకు సమాచారం ఇస్తే తాము పరిష్కరించ దానికి తమ సిబ్బందితో అన్ని విధాల మీకు సహకరిసామన్నారు.ఎవరైనా అల్లర్లు గలాటాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదు



**ప్రొద్దుటూరు ఆగస్టు 25:–** కూటమి ప్రభుత్వంలో మహిళలకు,చిన్న పిల్లలకు రక్షణ లేదని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక దొరసాని పల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి పాలనలో ఎమ్మెల్యే లు, మంత్రులు, కూటమి పార్టీల నాయకులు మహిళలను అసభ్యంగా దూషించడం, ఈ 15 నెలల కూటమి పాలనలో. మహిళలపై అత్యాచారాలు, దాడులు అధికమయ్యాయని వివరించారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లికి అనంతపురం ఎమ్మెల్యే క్షమాపణ తెలపాలని, అతనిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోలీసులను కించపరిచేలా వ్యాఖ్యానించిన స్పీకర్ అయ్యన పాత్రుడు క్షమాపణ చెప్పాలన్నారు.

# సబ్ జైలు తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

## ● బాలసదనంలో వసతులు తనిఖీ చేసిన న్యాయమూర్తి



**పత్తికొండ ఆగస్టు 25:–** సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనతో జీవితాలు మార్చుకోవాలని జిల్లా నయా సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి, పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి జోష్ణాదేవిలు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ సబ్ జైలును ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందుతున్న సేవలు, న్యాయవాదులు ఏర్పాటు చేసుకునే స్తోమత ఉందా లేదా , వారికి అందిస్తున్న ఆహారం తదితర విషయాలపై ఆరా తీశారు కార్యక్రమంలో జిల్లా సబ్ జైలర్ జనార్ధన్ సబ్జల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం స్థానిక బాలసదనం కు వెళ్లి అక్కడ చిన్నారులకు అందుతున్న సేవలు వారికి అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్యానల్ సూరజ్ నబి, సూపర్వైజర్ త్రివేణి భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు



**తొండూరు ఆగష్టు 25 :** స్థానిక తొండూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి రోజూ సుమారు 135 పైగా వచ్చిన రోగులను పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యం అందిస్తున్నామని డాక్టర్ హారీఫ్ పుల్లా అన్నార్రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న సేవలు పోందాలన్నార్రు హాస్పిటల్ కి వచ్చిన రోగులకు బిపి షుగర్ తదితర పరీక్ష నిర్వహించి,రోగులకు మందులు మాత్రలు పంపిణీ చేస్తామన్నారు

# మండలస్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ/ ఆగష్టు 25 :** మిర్యాలగూడలో గవర్నమెంట్ కాలేజీలో అండర్ 14 ,17బాలికలకు వాలీబాల్ కబడ్డీ కోకో పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో అద్భుత ప్రతిభ చూపించి మిర్యాలగూడ మండలాన్ని రాష్ట్రస్థాయిలో పేరు తేవాలని అన్నారుప్రతి పాఠశాలలో తప్పనిసరిగా క్రీడలు నిర్వహించాలని విద్యార్థులను ప్రోత్సహించాలని పీటీ లను కోరారుమండల విద్యాధికారి లావూరి బాలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రవి నాయక్ పీటీ లు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రత్నం ,మనోహరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**పత్తికొండ ఆగస్టు 25:–** అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తూ కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాంపురం కొట్టాల గ్రామంలో విలేకరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రోజులు గడుస్తున్నా యూరియా సమస్య పరిష్కారం కావడం లేదని,యూరియా సరఫరా లేక అన్నదాతలు రోడ్డెక్కి ధర్నా చేస్తున్న పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని అన్నారు. రైతుకు అందించాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుందని, కూటమి ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు.యూరియా కోసం రైతులు రోడ్లపై ధర్నా చేస్తున్నారంటే పాలన ఎలా ఉందో తెలుస్తోందని అన్నారు. యురియాను ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంటే రైతులకు ఇంకేం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. అలాగే అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కూడా అరకోరగా అమలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. రాష్ట్ర అనుబంధ సంఘాల నాయ కులు, జిల్లా ఉపాధ్యక్షుడు,జెడ్పిటిసి, మండల కన్వీనర్,ఎం మాజీ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, మైనారిటీ నాయకులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. కొట్టాల గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ మైనారిటీ నాయకులు హుస్సేన్ కుమార్తె నిఖా కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల ఆగస్టు 25:–** స్థానిక భాకరాపురం లోని అర్బన్ హెల్త్ సెంటర్ నందు అమెరికా లో ఉంటున్న పులివెందుల వాసి తిరుమల రెడ్డి మరియు శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైయస్ మనోహర్ రెడ్డి సందర్శించి ప్రజలకు అందిస్తున్న చికిత్స ల గురించి తెలుసుకున్నారు , స్వయంగా ఆయన కంటి పరీక్షలు చేయించుకొని వారు కల్పిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ గతం లో కూడా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి వైఎస్ మనోహర్ రెడ్డి ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి ఎంతో కృషి చేశారని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మెన్ హఫీజ్ పట్టణ ఉపాధ్యక్షులు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్,కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు రంగాపురం మధు, కొంగనపల్లి రవి, పద్మనాభ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు సాయిబాబు , బాబు, శంకర్ నేత్రాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివోహం కమిటీ సేవలు ప్రశంసనీయం



**ప్రొద్దుటూరు ఆగష్టు 25:–** శివోహం కమిటీ సేవలు ప్రశంసనీయమని రెడ్ల సేవా సంఘం, రెడ్ల కళ్యాణ మండపం ప్రతినిధులు కొనియాడారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారంనిర్వహించే శివోహం అన్నప్రసాద సేవా సంఘం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా రెడ్ల కళ్యాణ మండపం, రెడ్ల సేవా సంఘం సభ్యులు, దివంగత కుమ్మర లక్ష్మయ్య, శేషమ్మ ల మనుమరాలు దేప్తీదేవి జన్మదినం సందర్భంగా ఆమె తల్లిదండ్రులు హైమావతి, చంద్రమోహన్ సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 500 మంది ఈ కార్యక్ర మంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమం లో పాల్గొన్న వారు మాట్లాడుతూ దాదాపు గత 4 సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవా నిరతికి నిదర్శనమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురు యజకూటి సూర్యనారాయణ రెడ్డి, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, శేఖర్, దేవానంద్ పాల్గొన్నారు.

# సింగల్ యూస్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించాలి




**ప్రొద్దుటూరు ఆగస్టు 25:–** ప్రొద్దుటూరులోని వ్యాపార వాణిజ్య సముదాయాల అందరి సహకారంతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నియంత్రించే చర్యలకు శ్రీకారం చుట్టాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు సోమవారం స్థానిక మున్సిపల్ సభా భవనంలో ప్లాస్టిక్ నిషేధం హోమ్ కంపోస్టు పై మెప్మా ఆర్పీలు వ్యాపార వాణిజ్య సముదాయాల ప్రతినిధులు సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఆర్ పి కి హోమ్ కంపోస్టు పై టార్గెట్ ఇవ్వబడుతుందన్నారు ప్రతి ఆర్పి ఇంటింటికి వెళ్లి తడి చెత్త ఆధారంగా ఎరువు తయారీ విధానంపై అవగాహన అవగాహన కల్పించాలన్నారు. హోటల్లు కళ్యాణ మండపాలు ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తిగా అమలు చేయాలన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు వ్యాపారవేత్తలు ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు సానిటరీ ఇన్స్పెక్టర్లు నూర్ భాషా సుబ్బరాయుడు సునీత మెప్మా సీఎం మహాలక్ష్మి సి.ఓలు పలు హోటల్లు కళ్యాణ మండపాల యజమానులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చింది

## ● సూపర్ సిక్స్ అమలైన సందర్భంగా సూపర్ హిట్ కార్యక్రమం




**పత్తికొండ ఆగస్టు 25:–** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా అమలుచేసి కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ అయిందని పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళల ఆధ్వర్యంలో స్థానిక టిటిడి కళ్యాణ మండపం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దాదాపుగా ఎనిమిది వేల మంది మహిళలు ర్యాలీలో పాల్గొని శ్రీ శక్తి సత్త ను చాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళ సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలతో పాటు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. మహిళల కోసం కూటమి ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు, బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుంది అన్నారు. రాష్ట్రంలో మహిళలు "స్త్రీ శక్తి "పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించారన్నారు. త్వరలోనే 18 సంవత్సరాల నిండిన ప్రతి స్త్రీకి ఆడబిడ్డ నిధి నుండి నెలకు 1500 రూపాయలు అందజేసి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవుతుందన్నారు. సైకో జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు భ్రష్టు పట్టాయని, కూటమి పాలన వచ్చిన తర్వాతనే ఆర్థిక పరిస్థితిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,అలగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ సామర్థ్యంతో మెరుగు పరిచి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కూటమి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐసీటీఈ - అటల్ ఎఫ్‌డీపీ ఎలక్ట్రిక్ వెహికిల్స్‌లో తాజా పరిణామాలు




**కడప ఆగస్టు 15:–** కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ మరియు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అటల్ అకాడమీ కింద నిర్వహిస్తున్న అనే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఆగస్ట్ 25 నుంచి 30 వరకు వారం రోజుల కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.వివిధ ఐఐటి, ఎన్ ఐఐటి మరియు అధ్యాపకులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు కలిసి విద్యార్థులకు మరియు పరిశోధనకు అన్వయించే విధంగా ఎలక్ట్రిక్ వెహికిల్ (EV) సాంకేతిక పరిణామాలను విశ్లేషించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ మోహన్ వేల్, టెక్నికల్ అడ్వైసర్, EV నెక్సిస్ ప్రైవేట్ కంపెనీ చెన్నై మాట్లాడుతూ బ్యాటరీ టెక్నాలజీ , పవర్ ఎలక్ట్రానిక్స్, వాహన నియంత్రణ, చార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భద్రతా ప్రమాణాలు, మరియు తయారీ ప్రక్రియ వంటి అంశాలపై ప్రసంగించారు కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ సిద్ధాంతం –ప్రాక్టికల్ మధ్య ఉన్న తేడాను పూరించడానికి ల్యాబ్ ప్రాక్టీసులు, కేస్ స్టడీలు చాలా ముఖ్యమని ప్రస్తావించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాన సమన్వయకర్త మాట్లాడుతూ, "నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల ప్రాజెక్టులు మరియు స్టార్టప్‌లకు మార్గదర్శనం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం" అని పేర్కొన్నారు.కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూవివిధ బ్యాటరీలలో వైవిధ్యం ప్రయోజనాలు, పరిమితులు, ఖర్చు, భద్రత, మరియు బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (BMS)లో జరుగుతున్న అభివృద్ధులను వివరించారు. ప్రోగ్రాం కన్వీనర్ మరియు మెకానికల్ విభాగాధిపతి శ్రీ సురేష్ మాట్లాడుతూ చార్జింగ్ పరిణామాలుసాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికిల్స్, భద్రతా ప్రమాణాలు, ల్యాబ్ మరియు శిక్షణమోటార్ కంట్రోల్ , విద్యా ప్రణాళికలో కొత్త సిలబస్ డిజైన్, విద్యార్థి ప్రాజెక్టుల రూపకల్పనకు దోహదపడే విధంగా సెషన్లు నిర్వహిస్తమన్నరు. ఈ కార్యక్రమనికి కాలేజ్ కరస్పాండెంట్ శ్రీమతి కందుల రాజేశ్వరీ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్, కన్వీనర్లు డాక్టర్ ఎం. వి.నారాయణ, మెకానికల్ హెచ్ ఓ డీ సురేష్ కుమార్, కో ఆర్డినేటర్ డాక్టర్ టీ. సీ.పాములేటీ, డాక్టర్ డీ.రవికాంత్, వివిధ ఐఐటి , ఎన్ ఐఐటి మరియు ఇండస్ట్రీ ఎక్స్పర్ట్స్,విద్యార్థులు హాజరయ్యారు.

# యూరియా అధిక ధరలకు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు




**వేంపల్లె ఆగస్టు 25 :–** ఎరువుల దుకాణాదారులు రైతులకు యూరియాను అధిక ధరలకు విక్రయాలు చేస్తే అలాంటి ఫర్టిలైజర్స్ దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, సిఐ నర్సింహులు హెచ్చరించారు. సోమవారం వేంపల్లెలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను సిఐ నర్సింహులు, తాహసిల్దారు హరినాథ్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ రెడ్డిలు తనిఖీలు చేశారు. అలాగే గౌడన్లల్లో ఉన్న స్టాక్ ఎరువులను పరిశీలించడంతో పాటు విక్రయాలకు చెందిన రికార్డులను తనీఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కృత్రిమ కొరత సృష్టిచడం కాని, అధిక ధరలకు అమ్మడం, స్టాకు ఉన్న నో స్టాక్ బోర్డు పెట్టడం లాంటివి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు కోరిన ఎరువులు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదులు కూడ ఇవ్వాలని చెప్పారు. రికార్డుల్లో కూడ రైతుల వివరాలను పొందు పరచాలని చెప్పారు. ప్రభుత్వ నిబంధలను పాటించాలని సూచించారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఫర్టిలైజర్స్ షాపుదారులు ప్రవర్తించరాదని చెప్పారు. ఎరువుల దుకాణాలు తనిఖీ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం !

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళ్లుగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు. దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ది లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజసమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం



నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

# బిజెపిలో కొత్తతరానికి ప్రాధాన్యం

## రాంమాధవ్‌కు అవకాశ దక్కేనా




న్యూఢిల్లీ,ఆగస్ట్25(ఆర్‌ఎన్‌ఎ): భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్ధతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాటపడుతున్నారు. అధికారం చేపట్టిన గత పదకొండేళ్లుగా మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి పదవికి అనూహ్యంగా రాధాకృష్ణన్ ఎంపిక చేశారు. ఇదో రకంగా ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో జరిగిన వ్యవహారంగా చూడాలి. అలాగే ఇప్పుడు బిజెపి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి కట్టబెడతార్నది చూడాలి. మోడీ అనుయాయులకా లేక, పార్టీని నమ్ముకున్న వారికా అన్నది తెలియాలి. ఇప్పటికే అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్న నడ్డా స్థానంలో ఎవరన్నది తేలడం లేదు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కారణంగా నడ్డాను కొనసాగించారు. రాధాకృష్ణన్ లాగా ఇప్పుడు కొత్త తరం ఎవరైనా వస్తారా అన్న చర్చ సాగుతోంది. తెరవెనక్కి పోయిన రాంమాధవ్ లాంటి వారిని మళ్లీ ముందుకు తీసుకుని వస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. ఆయన సమకాలీన వ్యవస్తులపై బాగా పట్టు ఉండడంతో పాటు, ఆర్‌ఎస్‌ఎస్ మనిషి. అయితే ఏదైనా మోడీ ద్వయంను కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురలీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన లేకుండా అయ్యారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయ స్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను తప్పించే క్రమంలో కేంద్రమంత్రి మంత్రి మండలిలోకి తీసుకున్నారు. పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపిలో యోగి ఆదిత్యనాథ్ విజయంతో, రేపు మోదీ వారసుడుఉ అంటూ ప్రచారం సాగింది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోడీ ద్వయం ఇప్పుడు బిజెపి అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో ఎవరిని తెరపైకి తెస్తారన్నది చూడాలి.

# ఓటరుతో ఆధార్ నమోదు చేయాలి

## ● బోగస్ ఓట్ల ఏరివేత పక్కాగా సాగాలి




**న్యూఢిల్లీ,ఆగస్ట్25:** ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరక్కపోవడం, దానిని తప్పనిసరి చేయక పోవడంతో ఓటర్ల జాబితా ఎప్పుడూ గందరగోళానికి, విమర్శలకు గురవుతోంది. బీహార్ వ్యవహారంలో ఇది విమర్శలకు దారితీసింది. ఓట్ల నమోదు, తొలగింపు ప్రక్రియ అభిసు పాలయ్యింది. చివరకు సుప్రీం జోక్యం చేసుకునే పరిస్తితి వచ్చింది. విపక్షాలు ఆందోళనతో పార్లమెంట్‌ను స్తంభించ చేశాయి. ఈ క్రమంలో పక్కా ఓటరు నమోదు ప్రక్రియ అన్నది సవాల్‌గా తీసుకోవాలి. గతంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వచ్చాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించినా అది ముందుకు సాగలేదు. ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపినా, బీహారల్‌లో విమర్శల పాలయ్యింది. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందించవచ్చు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగించేయాలి. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టడం ముఖ్యం. దేశం యావత్తూ ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగితే పంచాయితీ ఉండదు. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచు కుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టాలి. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే అవశం ఉంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తించవచ్చున్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించవచ్చు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేయాలి. అలాగే ఇతరరాష్టాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకోవాలి. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తారు.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

న్యూఢిల్లీ,ఆగస్ట్25(ఆర్‌ఎన్‌ఎ): భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్-అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు. 2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత-పాక్-అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్-అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు- వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు. శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్-ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు- గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో భారత్‌కు



ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్-అమెరికా సంబంధాల్లో ఇండో-పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్-అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు.

# హెడ్ కోచ్‌గా 'దాదా'కు అవకాశం



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. 2026 సీజన్‌కు ముందు ఆయనను హెడ్ కోచ్‌గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్‌గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది. "ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్‌గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్ ఫ్రాంచైజ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్ పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్‌డబ్ల్యూ క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఎస్ఏ20- 2025 సీజన్‌కు ముందు ట్రాట్‌ను ప్రిటోరియా క్యాపిటల్స్ ప్రధాన కోచ్‌గా నియమించారు. అయితే ఆ సీజన్‌లో ఆడిన 10 గ్రూప్ మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్‌ను చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్ పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్ చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి. టీమ్‌ఇండియా ఆటగాడిగా, కెప్టెన్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర సౌరభ్ గంగూలీ సొంతం. తన 16 ఏళ్ల కెరీర్‌లో వేసిన గంగూలీ జట్టుకు ఎన్నో విజయాలు అందించారు. కష్ట కాలంలో ఉన్న సమయంలో కెప్టెన్సీ చేపట్టి జట్టు గతినే మార్చేశారు. కెప్టెన్‌గా జట్టును అద్భుతంగా నడిపించడంతోపాటు అనేక విజయాలు అందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా భారత జట్టుకు సేవలందించారు. ఇప్పుడు మొదటిసారిగా ఓ జట్టుకు హెడ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌లో ఎన్నోసార్లు హాఫ్ సెంచరీలు (80లు, 70లు) చేశాక, వాటిని సెంచరీలుగా మార్చలేకపోయిన అనుభవాన్ని పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో 80-90ల్లో విఫలమైన ఇన్నింగ్స్ ఉన్నాయని, వాటిని సరైన సెంచరీలుగా మలిస్తే 50 సెంచరీల మైలురాయిని దాటేవాడినని అన్నారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 38 అద్భుతమైన సెంచరీలు సాధించినప్పటికీ, ఏదో తెలియని లోటు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికీ తనకు తన పాత ఇన్నింగ్స్ చూడడమంటే చాలా ఇష్టమని చెప్పారు.

# ఎన్నో విషయాల్లో కోహ్లీ కంటే ముందున్న పుజారా



చతేశ్వర్ పుజారా ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారతీయ బ్యాటర్. పూజారా 16 మార్చి 2017న రాంచీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో 525 బంతులు ఎదుర్కొన్నాడు. అందులో భాగంగా ఏకంగా 672 నిమిషాల పాటు బ్యాటింగ్ ఉన్నాడు. ఈ జాబితాలో అతని తరువాత రాహుల్ ద్రావిడ్ (495 బంతులు) ఉన్నాడు. చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత బ్యాటర్. అతను తన కెరీర్లో మొత్తం 18 డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్ జాబితాలో పుజారా నాల్గవ స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో డాన్ బ్రాడ్‌మన్ ఉండగా.. ఆయన పేరిట 37 డబుల్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ మ్యాచ్ విజయాలలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన 3వ భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా. ఈ విషయంలో విరాట్ కోహ్లీ కంటే పుజారానే ముందున్నాడు. అతను మొత్తం 36 సార్లు భారత విజయాలలో 50 కంటే ఎక్కువ పరుగులు సాధించాడు. విరాట్ భారత్ నెగ్గిన టెస్టుల్లో 30 సార్లు 50 ప్లస్ స్కోర్ చేశాడు. ఈ జాబితాలో తొలి స్థానంలో సచిన్ టెండూల్కర్ (44), రాహుల్ ద్రవిడ్ (38) రెండవ స్థానంలో ఉన్నాడు. చతేశ్వర్ పుజారా గత 40 సంవత్సరాలలో ఒక టెస్ట్ మ్యాచులో మొత్తం 5 రోజులు బ్యాటింగ్ చేసిన ఏకైక భారత క్రికెటర్. 2017లో అతను శ్రీలంక జట్టుతో మ్యాచ్ లో అన్ని రోజులు బ్యాటింగ్ చేశాడు. క్రికెట్ చరిత్రలో అలా చేసిన రెండవ భారతీయుడు. ఇప్పటివరకు కేవలం 13 మంది బ్యాటర్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాలలో అత్యధిక టెస్ట్ విజయాలు సాధించిన భారత క్రికెట్ జట్టులో సభ్యుడు చతేశ్వర్ పుజారా. అతను 11 సార్లు సెన దేశాలలో విజయం సాధించిన జట్టులో భాగస్వామిగా ఉన్నాడు. ఈ జాబితాలో పుజారా తర్వాత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, అజింక్యా రహానే, రిషబ్ పంత్, కెఎల్ రాహుల్ ఉన్నారు. వీరందరూ 10-10 సార్లు సెన దేశాలలో గెలిచిన భారత జట్టులో సభ్యులుగా ఉన్నారు. చతేశ్వర్ పుజారా ఆగస్టు 24, 2025 న క్రికెట్ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించారు. కెరీర్లో మొత్తం 103 టెస్ట్ మ్యాచ్‌లాడిన పుజారా 43.60 సగటుతో 7195 పరుగులు సాధించాడు. చేశారు. 5 వన్డేలు ఆడిన పుజారా 51 పరుగులు చేశాడు.

# ఆసియా కప్ 2025లో పటిష్టంగా భారత్ బ్యాటింగ్




టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో ఐపీఎల్ 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

# డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు




## చేజారిన రూ.358 కోట్ల విలువైన ఒప్పందం




భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ %-% 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు.బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు. రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం , అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి. ఈ చట్టంతోపాటు ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, ఆర్థిక లావాదేవీలకు కూడా నిషేధం విధించబడింది. ప్రభుత్వం లక్ష్యం ఈ-స్పోర్ట్స్‌ను ప్రోత్సహించడం. ఇంతకుముందు చట్టబద్ధ గుర్తింపు లేని ఈ రంగానికి ఇప్పుడు అధికారిక మద్దతు లభించనుంది. యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ-స్పోర్ట్స్ పోటీలకు సహకారం అందించనుంది. అదనంగా, ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించనుంది. ఆన్‌లైన్ మనీ గేమింగ్ కారణంగా వ్యసనాలు, ఆర్థిక నష్టాలు, ఆత్మహత్యలు వంటి తీవ్రమైన పరిణామాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ బిల్లుతో ఆ సమస్యలు నివారించవచ్చని నమ్ముతోంది. మొత్తం మీద ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో డ్రీమ్ 11%-%బీసీసీఐ ఒప్పందం రద్దు కాగా భవిష్యత్తులో భారత క్రికెట్ జట్టుకు కొత్త ప్రధాన స్పాన్సర్‌గా ఎవరు ముందుకు వస్తారన్నది ఆసక్తికరంగా మారింది.మరోవైపు, టీమ్‌ఇండియాకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించబోమని డ్రీమ్ ఎలవన్ బీసీసీఐకు సమాచారం పంపినట్లు తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌ను నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ చట్టం-2025ను తీసుకురావడంతో డ్రీమ్ ఎలవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే డ్రీమ్ ఎలవన్ భారత్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. 2023-26 మధ్య టీమిండియా ఆడే మ్యాచ్‌లకు టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు డ్రీమ్ ఎలవన్ బీసీసీఐతో 358 కోట్లతో ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం నుంచి మధ్యలోనే వైదొలిగినా డ్రీమ్ ఎలవన్, బీసీసీఐకి భారీ పెనాల్టీ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిసింది. ఆన్‌లైన్ గేమ్స్‌పై కేంద్ర ప్రభుత్వం నియంత్రణ విధిస్తే మధ్యలోనే తప్పుకునేలా ఒప్పందంలోని నిబంధనలు ఉండటమే అందుకు కారణం. ఐపీఎల్‌లో ఫాంటసీ పార్టనర్‌గా ఉన్న మై 11 సర్కిల్ కూడా తప్పుకునే అవకాశం ఉంది. ఏటా ఆ సంస్థ బీసీసీఐకి 125 కోట్లు చెలిస్తోంది.

# జకోవిచ్, సబలెంకా శుభారంభం


**పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ లో జకోవిచ్ విన్**

**సబలెంకా చేతిలో రెబెకా మసారోవాను చిత్తు**

**రెండో రౌండ్‌కు దూసుకెళ్లిన అరెనా సబలెంకా**

**తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన మెద్వెదేవ్**

**బెంజమిన్ బోంజి చేతిలో ఘోర పరాజయం**



ప్రతిష్టాత్మక గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో స్టార్ ప్లేయర్స్ నొవాక్ జకోవిచ్, అరెనా సబలెంకా, ఎమ్మా రాడుకా శుభారంభం చేశారు. 13వ సీడ్ డేనియల్ మెద్వెదేవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. తొలి రౌండ్‌లోనే ఈ రష్యా ఆటగాడు ఇంటిదారి పట్టాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో ఏడో సీడ్ నొవాక్ జకోవిచ్ 6-1, 7-6(7/3), 6-2 తేడాతో విజయం సాధించారు. రెండో సెట్‌లో జకోవిచ్ కాస్త తడబడినప్పటికీ.. తన అనుభవాన్ని ఉపయోగించి గట్టెక్కాడు. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో జకోవిచ్.. అమెరికా ప్లేయర్ జాకరీ స్వజ్దాతో తలపడనున్నాడు.మాజీ ఛాంపియన్ రష్యా టెన్నిస్ స్టార్ డానిల్ మెద్వెదెవ్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. ఫ్రెంచ్ ఆటగాడు బెంజమిన్ బోంజి చేతిలో 6-4, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో ఓటమి పాలయ్యాడు. ఇతర పురుషుల సింగిల్స్ విభాగంలో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) గెలుపు బోణీ కొట్టాడు. ఇతర పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో ఆరో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో షెల్టన్ 6-3, 6-2, 6-4 తేడాతో ఇగ్నాసియో బుసె(పెరూ)ను ఓడించాడు. 16వ సీడ్ జాకుబ్ మెన్‌సిక్(చెక్ రిపబ్లిక్)7-6/(7/5), 6-3, 6-4తో నికోలస్ జారీ(చిలీ)పై, 18వ సీడ్ దేవిడోవిచ్ ఫొకినా(స్పెయిన్) 6-1, 6-1, 6-2తో అలెంగ్జాండర్ షెవ్‌చెంకో(కజకిస్థాన్)పై నెగ్గి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్, డిఫెండింగ్ ఛాంపియన్ అరెనా సబలెంకా రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన తొలి రౌండ్‌లో సబలెంకా 7-5, 6-1 తేడాతో స్విస్ టెన్నిస్ స్టార్ రెబెకా మసారోవాను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బుధవారం జరిగే రెండో రౌండ్‌లో రష్యాకు చెందిన పోలినాకు డెర్మెటోవాపై విజయం సాధించారు. 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రాడుకా 6-1, 6-2తో ఇనా షిబహారా(జపాన్)పై గెలుపొందింది. 62 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రాడుకా రెండు ఏస్‌లు సంధించింది. మరోవైపు షిబహారా ఐదు డబుల్ ఫాల్ట్‌లతో పాటు 36 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. యూఎస్ ఓపెన్: డే 1 ఫలితాలు:బెంజమిన్ బోంజి - డానిల్ మెద్వెదెవ్‌పై 6-3, 7-5, 6-7(5), 0-6, 6-4 తేడాతో విజయం.జెస్సికా పెగూలా - మయార్ షెరీఫ్‌పై 6-0, 6-4 తేడాతో విజయం.నొవాక్ జొకోవిచ్ - లీనర్ టియెన్‌పై 6-1, 7-6(3), 6-2 తేడాతో విజయం.ఎమ్మా నవారో - వాంగ్ యాఫన్‌పై 7-6(9), 6-3 తేడాతో విజయం.జాస్మిన్ పావోలిని - డెస్టనీ అయవాపై 6-2, 7-6(4) తేడాతో విజయం.విక్టోరియా అజరెంకా - హినా ఇనోయ్‌పై 7-6(0), 6-4 తేడాతో విజయం.ఆర్యనా సబలెంకా - రెబెకా మసారోవాపై 7-5, 6-1 తేడాతో విజయం.టెయ్లర్ ఫ్రిట్జ్ - ఎమిలియో నవాపై 7-5, 6-2, 6-3 తేడాతో విజయం.బెన్ షెల్టన్ - ఇగ్నాసియో బ్యూస్‌పై 6-3, 6-2, 6-4 తేడాతో విజయం.ఎమ్మా రాడుకాను - ఈనా షిబహారాపై 6-1, 6-2 తేడాతో విజయం.జానిస్ ట్జెన్ - వెరోనికా కుదెర్మెటోవాపై 6-4, 4-6, 6-4 తేడాతో విజయం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిస్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.







# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణితీ చోప్రా

ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

# కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

# మురగదాస్ మధరాసి..
# శివకార్తికేయన్ వైల్డ్ డోస్!

కొన్ని సినిమాలు స్టార్ హీరోల కెరీర్‌ను మరో లెవెల్‌కు తీసుకెళ్తాయి. తమిళంలో వరుస విజయాలతో దూసుకెళ్తున్న శివకార్తికేయన్‌కి మధరాసి అలాంటి అవకాశమేనని అభిమానులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఆయన్ను డైరెక్ట్ చేస్తున్నది గజిని, తుపాకీ, కత్తి లాంటి బ్లాక్‌బస్టర్లను ఇచ్చిన ఏఆర్ మురగదాస్ కావడంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌తోనే సినిమాపై బజ్ పెరిగిపోయింది. మాస్, క్లాస్ మిక్స్‌తో మురగదాస్ ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారని అప్పుడే క్లారిటీ వచ్చింది. ఇప్పుడు రిలీజ్ చేసిన ట్రైలర్ మాత్రం ఎక్స్‌పెక్టేషన్స్‌ని ఇంకో రేంజ్‌కి తీసుకెళ్లింది. ట్రైలర్ స్టార్ట్ లో హీరో జీవితం ఒక యాక్సిడెంట్ తరువాత పూర్తిగా మారిపోతుంది. ఆ సంఘటనతో అతని బ్రెయిన్ ఒక్క విషయంపైనే ఫిక్స్ అయి దానిని సాధించేందుకు ఏదైనా చేయగలననే మైండ్‌సెట్‌లోకి వెళ్తుంది. ఈ పాయింట్ చుట్టూ కథ తిరుగుతూ, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పటిష్టంగా కొనసాగనుందని ట్రైలర్ సూచించింది. అలాగే గన్ మాఫియాను ఎదుర్కొనే సైనికుడిగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమెతో శివకార్తికేయన్ కెమిస్ట్రీ బాగుంది. రొమాంటిక్ ట్రాక్ కూడా ఆకట్టుకునేలా మెలోడీ సాంగ్స్‌తో కలిపి చూపించారు. అనిరుధ్ సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్




ట్రైలర్‌కి బూస్ట్ ఇచ్చింది. యాక్షన్ బ్లాస్టింగ్ విజువల్స్‌తో పాటు శివకార్తికేయన్ ఎనర్జీ స్క్రీన్‌పై హైలైట్‌గా నిలిచింది. ట్రైలర్‌లో మురగదాస్ స్టైల్ డైరెక్షన్ స్పష్టంగా కనిపించింది. స్లీక్ ఫ్రేమ్స్, ఫాస్ట్ పేస్ నేరేషన్, యాక్షన్ హై వోల్టేజ్ పిక్చరైజేషన్‌తో ఆయన మళ్లీ తన ముద్ర వేసేలా ఉన్నాడు. ఇదే ఆయన కెరీర్‌లో పెద్ద కంబ్యాక్ మూవీ అవుతుందని ఇప్పటికే టాక్ వినిపిస్తోంది. భారీ బడ్జెట్‌తో శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. మాస్, క్లాస్ ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా ట్రైలర్ డిజైన్ చేయబడింది. మొత్తానికి మధరాసి ట్రైలర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఈ సినిమా డెఫినిట్ బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకాన్ని పెంచింది.


# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

## నటి అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.



# ఎన్టీఆర్ కోసం పెద్ద స్కెచ్ వేసిన ప్రశాంత్ నీల్..!



వార్ 2 తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో జరుగుతుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. డ్రాగన్ టైటిల్ తో రాబోతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ అసలు సిసలు మాస్ ఏంటో చూపించబోతున్నాడట ప్రశాంత్ నీల్. ఐతే ఈ సినిమా కోసం ప్రశాంత్ నీల్ భారీ స్కెచ్ వేశాడని తెలుస్తుంది. డ్రాగన్ బైలింగ్వల్ మూవీ.. వార్ 2 తో ఎన్టీఆర్ హిందీ ఆడియన్స్ ని అలరించాడు. సో అక్కడ కూడా తన మార్కెట్ పెరిగినట్టే. అందుకే డ్రాగన్ ని డైరెక్ట్ హిందీ సినిమాలా తీసే ప్లాన్ లో ఉన్నారట. డ్రాగన్ లో ఒక ఇంపార్టెంట్ రోల్ ఉందట. ఆ రోల్ కి హిందీలో ఒక స్టార్ ని సెలెక్ట్ చేస్తున్నారట. ఐతే హిందీలో ఆ స్టార్ చేసే రోల్ ని సౌత్ వరకు మరో తమిళ స్టార్ ని తీసుకుంటున్నారట. అంటే బైలింగ్వల్ మూవీ లాగా ఒకే కథ ఒకే స్క్రీన్ ప్లే.. కానీ హిందీలో ఒకరు చేసే రోల్ ని సౌత్ లో మరో స్టార్ చేస్తారట. ఈ అటెంప్ట్ క్రేజీగా ఉండబోతుందని తెలుస్తుంది. ఇంతకీ ఎన్టీఆర్ తో స్క్రీన్ షేర్ చేసుకునె ఆ స్టార్ ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఒకే సినిమాలో డబుల్ ధమాకా అన్నట్టుగా ఎన్టీఆర్ కోసం హిందీలో ఒకరు, తమిళ్ స్టార్ ఒకరు పనిచేయబోతున్నారు. ఈ స్కెచ్ చూస్తుంటేనే ప్రశాంత్ నీల్ ఈ మూవీని ఎలా ప్లాన్ చేస్తున్నారో అర్ధమవుతుంది. ఈ మూవీలో హీరోయిన్ గా రుక్మిణి వసంత్ నటిస్తుంది. సౌత్ లో ఆమె ఫాలోయింగ్ రోజు రోజుకి పెరుగుతుంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో.. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో సినిమా అనగానే అంచనాలు భారీగా ఉన్నాయి. ఐతే ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ ఎన్ని అంచనాలతో వచ్చినా దానికి మించి సినిమా ఉంటుందని అంటున్నారు. ప్రశాంత్ నీల్ కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎక్స్ పెక్టేషన్స్ దృష్టిలో పెట్టుకునే ఈ సినిమా చేస్తున్నట్టు తెలుస్తుంది. దేవర 1,

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar,